RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :169 గురువారం , అక్టోబర్ 09, 2025, పేజీలు -20 వెల :5/-

# ఛలో బస్ భవన్

## బీఆర్ఎస్ పిలుపు.. ఛార్జీలు తగ్గించాలని డిమాండ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి




ఛలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు బస్ భవన్ దగ్గర బీఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టనున్నారు. సిటీలో ఆర్టీసీ ఛార్జీల పెంపును ఖండిస్తూ.. బీఆర్ఎస్ ఆందోళనకు దిగనుంది. ఈ నేపథ్యంలో మెహిదీపట్నం నుంచి బస్ భవన్ వరకు ఆర్టీసీ బస్సుల్లో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఇతర నేతలు ప్రయాణం చేయనున్నారు. బస్ భవన్‌కు చేరుకుని ఆర్టీసీ ఎండీకి ఛార్జీల పెంపుపై మెమోరాండం ఇవ్వనున్నారు. ఈ మేరకు బస్ భవన్ ముందు ధర్నా చేపట్టి సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేయనుంది. -మిగతా2లో

# బీఆర్ఎస్ ఛలో బస్ భవన్‌పై మంత్రి పొన్నం

## ఆర్టీసీ కార్మికులపై కేసులు పెట్టిన వాళ్లు ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి:




బీఆర్ఎస్ పార్టీ చేపట్టబోతున్న ఛలో బస్ భవన్ కార్యక్రమంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఛలో బస్ భవన్ చేపట్టేవారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఛలో బస్ భవన్‌తో అనవసరమైన రాజకీయ కుట్రకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులపై కేసులు పెట్టిన వాళ్లు ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే మాజీ సీఎం కేసీఆర్ కనీసం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం గాంధీ భవన్‌లో మాట్లాడారు..ఆర్టీసీపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆర్టీసీలో అనేక . -మిగతా2లో



# బీసీ రిజర్వేషన్ బిల్లుపై విచారణ వాయిదా..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీసీ రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ హైకోర్టు తీర్పును గురువారంకి వాయిదా వేసింది. రేపు మధ్యాహ్నం 2:15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్ట్ విధానం అమలు చేశారా? -మిగతా2లో

## మా ఓపికను పరీక్షించొద్దు.. హైకోర్టు హెచ్చరిక..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పిటిషనర్లను ఉద్దేశించి తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇదే చివరి విచారణ కాదని.. అన్ని అంశాలనూ ప్రస్తావించొద్దని సూచించింది. తమ ఓపికను పరీక్షించకండంటూ పిటిషనర్లను ఉద్దేశించి సున్నితంగా హెచ్చరించింది. గంటలకొద్దీ ఒకే అంశం ప్రస్తావించి, తమ సమయాన్ని వృథా చేయొద్దని చెప్పింది. 2లో

# నాదర్‌గుల్‌లో హైడ్రా కూల్చివేతలు..

## -బాధితులకు న్యాయం



**తెలంగాణపత్రికప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా లోని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల నాదర్‌గుల్‌లో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను(వెంచర్) ఇవాళ(బుధవారం) కూల్చివేశారు. ఇక్కడ 1986లో టెలికాం కో - ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఒక వెంచర్‌గా దాదాపు 100 ఎకరాల భూమిలో ప్లాట్లను ఏర్పాటు చేసి, సొసైటీ సభ్యులకు పంపిణీ చేసింది.అయితే, 2016లో ధరణి ద్వారా అక్రమ పాస్‌బుక్కులు సృష్టించి, సొసైటీకి చెందిన భూమిలో మరో నూతన వెంచర్‌ను ఏర్పాటు చేశారు -మిగతా2లో

# నగరంలో క్లైమేట్ ఛేంజ్..

## పలు చోట్ల వర్షం..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నగరంలోని వాతావరణంలో అకస్మాత్తుగా మార్పు ఏర్పడింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. మరికొన్ని చోట్ల ఎండతో కూడిన వర్షం పడుతుంది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. అయితే ఆకస్మాత్తుగా వాతావరణంలో మార్పులు రావడంతో.. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండాకాలంలోనూ లేనంత వేడిగా ఇప్పుడు వాతావరణం ఉంది.ఈ వేడి ప్రభావంతోనే.. వాతావరణంలో ఇలాంటి మార్పులు చోటుచేసుకున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ వాతావరణ మార్పుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కోఠి, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకాపూల్, ఫిలింనగర్‌లో మోస్తరు వర్షం కురుస్తోంది.

# మంత్రుల మధ్య ముగిసిన వివాదం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ మధ్య వివాదం ముగిసింది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చొరవతో ఇద్దరి మధ్య వివాదానికి తెరపడినట్లైంది. ఎట్టకేలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారు. 'లక్ష్మణ్ బాధ -మిగతా2లో

## అడ్లూరి నాకు సోదరుడు

### కలిసే ముందుకెళ్తాం: పొన్నం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర దుమారం రేపుతోన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఎపిసోడ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా ప్రకటనను విడుదల చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తనకు సోదరులవంటివారన్నారు. కాంగ్రెస్ పార్టీలో తమకు 30 సంవత్సరాలుగా ఉన్న స్నేహబంధం రాజకీయాలకు మించినదే అని చెప్పుకొచ్చారు. 'మా ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం, పరస్పర గౌరవం ఎప్పుడూ అలాగే కొనసాగింది. మా బంధం ఎవరు విడదీయరానిది. -మిగతా2లో

# విద్యార్థుల గోస పట్టడం లేదు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. -మిగతా2లో

# ఇలాంటి తప్పు మళ్లీ చేయను

## - హెల్మెట్ లేని బైకర్ల ఫోన్లలో వాట్సాప్ స్టేటస్

## - వినూత్న కార్యక్రమానికి జీడిమెట్ల పోలీసుల శ్రీకారం

తెలంగాణ పత్రిక ప్రతినిధి:




హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల కలిగే అనర్థాలను వాహనదారులకు వివరిస్తూ జీడిమెట్ల పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తూ వారి ఫోన్లలో 'హెల్మెట్ లేకపోవడం వల్ల పోలీసులు నన్ను పట్టుకున్నారు. భవిష్యత్తులో ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకే అని అర్థమైంది. ఇలాంటి తప్పు మళ్లీ చేయను..' అంటూ వాట్సాప్ స్టేటస్‌ను పెట్టిస్తున్నారు.ఇటీవలి కాలంలో అర్ధరాత్రి వేళ హెల్మెట్ లేకుండా అతివేగంగా ప్రయాణించి ప్రమాదాలకు గురై ఎంతో మంది యువకులు ప్రాణాలను కోల్పోయారు. ఈ మరణాలను ఆపేందుకు బాలానగర్ ఏసీపీ నరేష్?రెడ్డి, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ లేని వాహనదారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం వారి ఫోన్‌తోనే ఫొటో తీసి వారి వాట్సాప్ స్టేటస్‌లో పెట్టించారు. ఇది వాహనదారుల్లో బాధ్యతను పెంచుతుందని ఏసీపీ నరేష్‌రెడ్డి, సీఐ మల్లేష్ అన్నారు.



# బీజేపీ ఎలక్షన్ కమిటీ కీలక సమావేశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీలు వెలువడటంతో ప్రధాన పార్టీలు, కూటముల్లో ఒక్కసారిగా వేడి మొదలైంది. సీట్ల షేరింగ్, అభ్యర్థుల పేర్ల ఖరారుపై విస్తృత మంతనాలు, సమావేశాలు జరుగుతున్నాయి. బీజేపీ ఎలక్షన్ కమిటీ బుధవారం నాడు పాట్నాలో కీలక సమావేశం జరిపింది. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ధర్మేంద్ర ప్రధాన్, ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, కో-ఇన్‌చార్జి కేశవ్ ప్రసాద్ మౌర్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. బీజేపీ కీలక నేతలు సమావేశంలో పాల్గొన్నారు. అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. -మిగతా2లో

## 15 సీట్లు ఇస్తే సరి.. లేకుండా పోటీ చేయం..

# బీజేపీ పార్ట్‌నర్ హుకుం

వివరాలు2లో

# రష్యాపై ఉక్రెయిన్ క్షిపణి దాడి .. ముగ్గురు మృతి

వివరాలు2లో

# 26/11 తర్వాత పాక్‌పై ఎందుకు దాడి చేయలేదో కాంగ్రెస్ చెప్పాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 2008లో జరిగిన ఉగ్రదాడులకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దీటుగా స్పందించలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విదేశీ ఒత్తిడులకు తలొగ్గిందని విమర్శిం చారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు మోదీ. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ఫేజ్-1ను మోదీ బుధవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. ఉగ్రదాడికి దీటుగా సైనిక చర్య తీసుకోకుండా ఇండియాపై ఒక దేశం ఒత్తిడి తెచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఛలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపు

-మొదటి పేజీ **తరువాయి:** కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచిన విషయం తెలిసిందే. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ–ఆర్డినరీ, ఈ–ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ–మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీలు పెంచింది. ఈ మేరకు మొదటి మూడు స్టేజిలకు రూ.5, 4వ స్టేజి నుంచి రూ.10 అదనపు ఛార్జీలు వసూలు చేస్తోంది. మెట్రో డీలక్స్, ఈ–మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో పెంచిన బస్సు ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

## నాదర్‌గుల్‌లో హైడ్రా కూల్చివేతలు

-మొదటి పేజీ **తరువాయి:** ఈ క్రమంలో దాదాపు 23 ఇంటి నిర్మాణ అనుమతులని అక్రమంగా పొందారు. ఈ అక్రమాలను గమనించిన అసలైన ప్లాట్ యజమానులు కలెక్టర్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధితులు హైడ్రా ఆశ్రయం తీసుకున్నారు. ఈ విషయంపై హైడ్రా అధికారులు సమగ్ర విచారణ జరిపి, అక్రమంగా మంజూరైన పర్మిషన్లను రద్దు చేశారు. అనంతరం అసలైన యజమానులకు వారి ప్లాట్లను తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఇతర అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. వారికి న్యాయం జరగడంపై బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు హైడ్రా అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

## విద్యార్థుల గోస పట్టడం లేదు..

-మొదటి పేజీ **తరువాయి:** పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. రేపు ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

## బీజేపీ ఎలక్షన్ కమిటీ కీలక సమావేశం..

## అభ్యర్థుల పేర్లపై చర్చ

మొదటి పేజీ **తరువాయి:**

-ఎన్డీయే కీలక సమావేశం

కాగా, ఎన్డీయే భాగస్వామ్య పార్టీల కీలక సమావేశం కూడా బుధవారంనాడు పాట్నాలో నిర్వహిస్తున్నారు. బీజేపీ, జేడీయూ, ఎల్‌జేపీ (రామ్‌విలాస్), ఇతర భాగస్వామ్య పార్టీలకు చెందిన కీలక నేతలు ఇందులో పాల్గొంటున్నారు. ఆయా పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, బీజేపీ, జేడీయూ చెరో 103 స్థానాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. జితిన్ రామ్ మాంఝీ 'హిందుస్థాని అవామ్ మోర్చా' 15 నుంచి 18 సీట్లు డిమాండ్ చేస్తోంది. బీజేపీ 7 నుంచి 8 సీట్లు ఇవ్వచూపుతోంది. చిరాగ్ పాశ్వాన్ ఎల్జేపీ 40 నుంచి 50 సీట్లు కోరుతుండగా, బీజేపీ 20 సీట్లు ప్రతిపాదిస్తోంది.
మరోవైపు కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కూడా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు బుధవారంనాడు పాట్నాలో సమావేశమవుతోంది. సీట్ల షేరింగ్ ఫార్ములాను మాత్ర విపక్ష 'ఇండియా' కూటమి ఇంకా ప్రకటించలేదు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలను నవంబర్ 6,11 తేదీల్లో రెండు విడతల్లో నిర్వహించనున్నట్టు ఈసీ ఇటీవల ప్రకటించింది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

## రష్యాపై ఉక్రెయిన్ క్షిపణి దాడి .. ముగ్గురు మృతి

-మొదటి పేజీ **తరువాయి:** రష్యాలోని బెల్గోరోడ్ ప్రాంతంలోని గ్రామంపై క్షిపణి దాడి జరిగింది. బుధవారం జరిగిన ఈ దాడిలో ముగ్గురు మరణించినట్లు స్థానిక గవర్నర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరికొందరు శిథిలాల కింద చిక్కుకున్నారని అన్నారు. "ఉక్రెయిన్ సరిహద్దులోని షెబెకిన్స్కి జిల్లాలోని మాస్లోవా ప్రిస్టన్ గ్రామం క్షిపణి దాడికి గురైంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ముగ్గురు వ్యక్తులు మరణించగా, ఒకరు గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపడుతున్నారు" అని గవర్నర్ వ్యాచెస్లావ్ గాడ్కోవ్ టెలిగ్రామ్‌లో తెలిపారు. ఈ దాడికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి వుంది.

## 26/11 తర్వాత పాక్‌పై ఎందుకు దాడి చేయలేదో కాంగ్రెస్ చెప్పాలి

-మొదటి పేజీ **తరువాయి:** ఉగ్రదాడికి దీటుగా సైనిక చర్య తీసుకోకుండా ఇండియాపై ఒక దేశం ఒత్తిడి తెచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ హోంమంత్రి చిదంబరం ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రధాని ప్రస్తావించారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. మాకు జాతీయ భద్రతే ముఖ్యం తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.

## బీఆర్ఎస్ ఛలో బస్ భవన్‌పై మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు..

-మొదటి పేజీ **తరువాయి:** ఆర్టీసీపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సంరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ బాకాయిలను తాము కడుతున్నామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం గుడిని, గుడి లింగాన్ని మింగినట్టు ఆర్టీసీని పూర్తిగా ధ్వంసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం కొంత ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. ఆర్టీసీకి లాభాలు వచ్చే విధంగా కార్యాచరణ తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ..గురువారం బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలపునిచ్చింది.

## బీసీ రిజర్వేషన్ బిల్లుపై విచారణ వాయిదా..

-మొదటి పేజీ **తరువాయి:** బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు?, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా?, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా?.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా? అని కూడా ఏజీని ప్రశ్నించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరింది. ఇదిలా ఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ సముద్రాల రమేశ్, బుట్టెంబారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలా ఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరఫు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం.. 2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరఫు లాయర్ గుర్తు చేశారు.

## మా ఓపికను పరీక్షించొద్దు.. హైకోర్టు హెచ్చరిక..

-మొదటి పేజీ **తరువాయి:** ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫు లాయర్ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించాయని చెప్పారు. జీఓ పై స్టే ఇవ్వాలని కోరడం సరైంది కాదని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. పిటిషనర్ లాయర్లు ఇన్నిగంటలు వాదనలు వినిపిస్తే.. మాకు అవకాశం వస్తుందా.. అంటూ ప్రశ్నించారు. కులగణన లెక్కలు ఫోర్జరీ అనుకుంటున్నారా.. వాస్తవాలు తెలియకుండా పిటిషనర్లు ఎలా మాట్లాడుతారని అన్నారు. 2018లో తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం పాసైన సమయంలో ఈ కసరత్తు జరగలేదని, 2019లో EWS 10% రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయని అభిషేక్ మను సింఘ్వీ గుర్తు చేశారు. ఫలితంగా మొత్తం రిజర్వేషన్లు 50% దాటి అదనంగా 10 %.. అంటే మొత్తం రిజర్వేషన్ల శాతం 60 శాతానికి చేరుకుందని చెప్పారు. బిల్లు గవర్నర్‌కు పంపి ఆరు నెలలు అవుతోందని, ఆరు నెలల పాటు గవర్నర్ ఈ బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.. అటు తిరస్కరించ లేదు, ఇటు ఆమోదించలేదని అభిషేక్ మను సింఘ్వీ పేర్కొన్నారు.

## మంత్రుల మధ్య ముగిసిన వివాదం

-మొదటి పేజీ **తరువాయి:** 'లక్ష్మణ్ బాధ పడిన దానికి నేను క్షమాపణలు కోరుతున్న. లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెప్తున్న. కరీంనగర్‌లో మాదిగ సామాజిక వర్గంతో నేను కలిసి పెరిగా' అంటూ మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు. కాగా.. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో అడ్లూరిని ఉద్దేశించి పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో రచ్చ చెలరేగింది. పొన్నం వ్యాఖ్యలను అడ్లూరి తీవ్రంగా ఖండించగా.. తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని పొన్నం చెప్పుకొచ్చారు. ఈ వివాదం చిలికిచిలికి గాలి వానగా మారింది. ఈ క్రమంలో మంత్రుల మధ్య సయోధ్య కుదిర్చేందుకు పీసీసీ చీఫ్ రంగంలోకి దిగారు. అందులో భాగంగానే ఈరోజు ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మంత్రులు పొన్నం, అడ్లూరి హాజరయ్యారు. ఇద్దరు మంత్రుల కలిసి సమన్వయంతో పనిచేయాలని మహేష్ గౌడ్ సూచించారు. చివరకు మంత్రి అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పడంతో వివాదం ముగిసింది.

## అడ్లూరి నాకు సోదరుడు

-మొదటి పేజీ **తరువాయి:** నేను ఆయనపై ఎటువంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదు' అని తేల్చి చెప్పారు.అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన వ్యక్తిగా, బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా, తనకు ఎవరిపైనా అలాంటి అభిప్రాయం ఉండదన్నారు. రాజకీయ దురుద్దేశంతో కొంతమంది తన వ్యాఖ్యలను వక్రీకరించి, వాస్తవానికి భిన్నంగా ప్రచారం చేశారని మండిపడ్డారు. అపార్థాల వల్ల అన్నలాంటి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మనసు నొచ్చుకుందని తెలిసి తీవ్రంగా విచారిస్తున్నట్లు తెలిపారు. అడ్లూరి లక్ష్మణ్ మనసు నొచ్చుకొని ఉంటే చింతిస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయడంలో, రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం సాధనలో, ప్రజల అభ్యున్నతికై తాము ఇద్దరం కలిసికట్టుగా కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## 15 సీట్లు ఇస్తే సరి.. లేకుండా పోటీ చేయం.. బీజేపీ పార్ట్‌నర్ హుకుం

-మొదటి పేజీ **తరువాయి:** ఒకవైపు వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలకు బిహార్ సన్నద్ధమవుతుంటే మరోవైపు నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ లో రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. చాలాకాలంగా తమను చిన్నబుచ్చుతున్నారని, తమను పట్టించుకోవడం లేదని మాజీ ముఖ్యమంత్రి, ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన హిందుస్థాని అవామ్ మోర్చా (సెక్యులర్) చీఫ్ జీతన్ రామ్ మాంఝీ ఆక్రోశం వ్యక్తం చేశారు. ఈసారి కనీసం 15 సీట్లు అయినా ఇవ్వకుంటే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసేది లేదన్నారు. అయితే ఎన్డీయేలోనే కొనసాగుతామని తెలిపారు. 'మాకు 15 సీట్లు ఇవ్వకుంటే ఎన్నికల్లో పోటీ చేసే ప్రసక్తే లేదు. మమ్మల్ని అమానించినట్టు, మా వాళ్లను నిర్లక్ష్యం చేసినట్టు భావిస్తున్నా. మేము ప్రతిసారీ ఎన్డీయేకు మద్దతిస్తూనే ఉన్నాం. మమ్మల్ని గౌరవించాల్సిన బాధ్యత వారికి ఉంది. 15 సీట్లు ఇస్తే 8–9 సీట్లు గెలుచుకుంటాం. ఇవ్వకుంటే 60 నుంచి 70 నియోజకవర్గాల్లో మా పార్టీ పరపతిని పెంచుకోవడం మినహా మాకు మరో మార్గం లేదు. చిరాగ్ (పాశ్వాన్)కు సీట్లపై మాకెలాంటి అభ్యంతరం లేదు. కానీ దయచేసి మా గౌరవాన్ని కాపాడండి' అని జీతన్ రామ్ మాంఝీ అన్నారు. జీతన్ రామ్ మాంఝీతోపాటు మరో దళిత నేత, కేంద్ర మంత్రి, లోక్‌జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్ సైతం తమ పార్టీకి 40 నుంచి 50 సీట్లు ఇవ్వాల్సిందేనని పట్టుదలతో ఉన్నారు. బీజేపీ 20 సీట్లు ఇచ్చేందుకు ప్రతిపాదిస్తోంది. ఈ నేపథ్యంలో పాశ్వాన్ తన తండ్రి వర్ధంతి (అక్టోబర్) సందర్భంగా తన 'ఎక్స్' ఖాతాలో చేసిన పోస్ట్ ఆసక్తికరంగా మారింది. 'మా తండ్రి ఎప్పుడూ చెప్పేవారు. పాపం చేయకు, పాపం భరించకు, జీవించాలనుకుంటే మరణించడం నేర్చుకో, ప్రతి అడుగులో పోరాటం చేయడం నేర్చుకో' అని ఆ పోస్టులో చిరాగ్ రాశారు. జీతన్ రామ్ మాంఝీ సైతం బుధవారం ఒక ట్వీట్‌లో భారతంలోని ఓ ఘట్టాన్ని ప్రస్తావించారు. మహాభారతంలో పాండవులు కేవలం ఐదు ఊళ్లు అడిగిన విషయాన్ని గుర్తుచేస్తూ... మాకు కేవలం 15 ఊళ్లు (సీట్లు) ఇస్తే చాలునంటూ ట్వీట్ చేశారు.

## షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన ఎస్సై మల్లేష్

మఠంపల్లి : అక్టోబర్ 08 ( తెలంగాణ పత్రిక)

జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మఠంపల్లి గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యారినిలకు షీ టీమ్స్ మహిళల భద్రత బాలికా చైతన్యం సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని




అన్నారు.టీ సేఫ్ యాప్ పై విద్యార్థినిలు అవగాహన కలిగియుండాలని అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. ఈ



కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుష్మా , వైస్ ప్రిన్సిపల్ స్వాతి,షి టీమ్ సిబ్బంది కవిత, సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, పోలీస్ కళా బృందం ఇన్చార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, సత్యం, కృష్ణా, నాగార్జున, విద్యార్థినీలు మరియు ఉపాధ్యాయనిలు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పట్టణంలో దత్తగిరి కాలనిలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులు

-మురికి కాలువల విస్తీర్ణం పనుల నిర్మాణానికి శ్రీకారం

జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 08,

జహీరాబాద్ పట్టణంలో లోని దత్తగిరి కాలనీ మరియు ఆదర్శ నగర్ కాలనీ ప్రధాన రహదారిలో రోడ్డు పైనకి దుకాణ దారులు మరియు హెూటల్స్ మరియు రకరకాల వ్యాపారస్థుల మురికి కాలువలు దాటి రోడ్డు పైకి కబ్జాలు చేసి అక్రమంగా నిర్మాణాలు నిర్మించారు. గత పది సంవత్సరాలు నుండి ఎంతో ఇబ్బందులో కాలనీ వాసులు వ్యక్తం చేసారు. మున్సిపల్ కమిషనర్ తో చెప్పిన కూడా గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం ధోరణితో పనులను పట్టించుకోలేక వాహన దారులు మరియు కాలనీ వాసులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఇప్పటి ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో మురికి కాలువలను మరియు రోడ్డు పైకి వచ్చిన అక్రమ నిర్మాణాలను స్థానిక జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ గారు





మరియు స్థానిక పట్టణ సీఐ శివలింగం గారు మరియు పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్ గారు మరియు సంబందించిన అధికారుల సమక్షంలో అన్నింటిని తొలిగించి మురికి కాలువలు నిర్మాణ పనులను ప్రారంభించడం జరుగుతుంది.మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మురికి కాలువల నిర్మాణం అనేది పట్టణాలు, గ్రామాల్లో పారిశుధ్యం ప్రజల ఆరోగ్య విధానాన్ని మెరుగు పరుస్తూందని, వ్యర్థ జలాలను సరైన మార్గంలో ప్రవహింపజేసి, రోడ్లపై నీరు నిలవడాన్ని, దోమలు వృద్ధి చెందడాన్ని, వ్యాధుల వ్యాప్తిని అరికడుతుంది. మురికి కాలువలు సరిగ్గా నిర్మించకపోతే,వాటిని మూసి వేయడం ద్వారా, సేంద్రియ వ్యర్థలు పేరుకుపోయి, కాలువల్లోనే నిలిచిపోయి దోమలు వృద్ధి చెందడానికి, దుర్వాసన రావడానికి కారణమవుతాయి. మురికి కాలువలపైన మళ్ళీ అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకొంటాము అని స్థానిక అధికారులు తెలిపారు.

# పెంటాఖుర్దు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్ 8.

గ్రామ కమిటీ ఆధ్వరంలో తెలంగాణ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కాటా కేంద్రం ప్రారంభోత్సవం తెలంగాణలో ధాన్యం కొనుగోలు కాటా కేంద్రాల ప్రారంభం రైతుల నుంచి ప్రత్యక్షంగా ధాన్యం సేకరణ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ 2025–26 నిమిత్తం ధాన్యం కొనుగోలు కాటా కేంద్రాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఒక కేంద్రాన్ని ప్రారంభించార 'రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వానికి విక్రయించే





విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. రైతుల పట్ల న్యాయం చేయడమే మా ప్రధాన లక్ష్యం" అని అన్నారు. రైతు బంధు, రైతు భరోసా కేంద్రాలతో సమన్వయంగా కాటా కేంద్రాల నిర్వహణ. ధాన్యం తేమ శాతం 17% లోపల ఉండాలి – అధికారులు స్పష్టం. రైతులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, "ప్రైవేటు వ్యాపారుల నుంచి విముక్తి లభించింది. మాకు న్యాయమైన ధర అందే పరిస్థితి ఇది" అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘాల మరియు అధికారులం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ: కమిటీ సభ్యులు రమా,టి సరూప,జి సుప్రియ,రుచిత, సవిత, పంచాయతీ కార్యదర్శి ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు.

# వడ్డెర సమాజం బలోపేతం కోసం కృషి చేస్తాం

-కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా దండుగుల స్వామి

-సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ గా పీట్ల శివకుమార్ నియామకం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8:

కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమాజ ఐక్యతను కాపాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం తీసుకురావాలనే ఉద్దేశంతో సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దండుగుల స్వామిని కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా, పీట్ల శివకుమార్‌ను సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ గా నియమిస్తూ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన దండుగుల స్వామి మాట్లాడుతూ – "వడ్డెర సమాజానికి గౌరవం, ఆత్మగౌరవం తీసుకురావడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నానని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి సభ్యుడి సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ బాధ్యతను నాకు నమ్మకంతో అప్పగించిన జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ కి హృదయపూర్వక





ధన్యవాదాలు తెలియజేశారు. సోషల్ మీడియా ఇంచార్జ్‌గా నియమితులైన పీట్ల శివకుమార్ మాట్లాడుతూ "వడ్డెర సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తేవడమే కాకుండా, సోషల్ మీడియా ద్వారా సమాజ ఐక్యతను పెంపొందించడమే తన లక్ష్యమని, వడ్డెర యువతలో అవగాహన, చైతన్యం పెంపొందించే దిశగా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతామని తెలిపారు. జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ "వడ్డెర సమాజం రాష్ట్ర రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం పొందాలంటే యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ పరిధిలో దండుగుల స్వామి, పీట్ల శివకుమార్ లాంటి చురుకైన నాయకులు బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. వీరి నాయకత్వంలో వడ్డెర సమాజం మరింత బలోపేతం అవుతుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధి, సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం కోసం వడ్డెర సంఘం కృషి చేస్తున్న తరుణంలో ఈ నియామకాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయన్నారు. కుత్బుల్లాపూర్ పరిధిలో వడ్డెర సమాజం ఒకే గొంతుతో ముందుకు సాగుతూ, తమ ఉనికిని రాష్ట్ర రాజకీయ పటంలో బలంగా ముద్రించాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. వడ్డెర సంఘం నాయకులు, యువత సంఘం సభ్యులు దండుగుల స్వామి, పీట్ల శివకుమార్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

# కొమరం భీమ్ 85వ వర్ధంతి ని విజయవంతం చేయండి

-ఆదివాసి ప్రజా సంఘాల పిలుపు

పెద్ద గూడూరు కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల కోసం, ఆదివాసి ప్రజల అస్తిత్వం కోసం " జల్ జంగిల్ జమిన్ " మావ నాటే మావ రాజ్ " నినాదం తో, ఆదివాసీ ల 12 గూడెంలను ఏకం చేసి, నిజాం సైన్యంతో పోరాడి అశ్వయుజ శుద్ధ పౌర్ణమినాడు అమరుడైన ఆదివాసీ ల ఆశజ్యోతి, గోండ్ వీరుని 85 వ వర్ధంతి నీ కొత్తగూడ మండల కేంద్రం లో అక్టోబర్ 10 శు



క్రవారం రోజున, ఆదివాసి ప్రజా సంఘాలు నిర్వహించడం జరుగుతుంది. కావున "కుమ్రం భీం" 85 వ వర్ధంతి కార్యక్రమనీకీ ఉమ్మడి కొత్తగూడ మండలంలో ఉన్న ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు, ఆదివాసి ఉద్యోగ సంఘాలు, ఆదివాసి దొర పటేళ్ళు, ఆదివాసీ ప్రజా ప్రతి నిధులు, ఆదివాసి విద్యార్థి సంఘం, ఆదివాసి మహిళా సంఘాలు, ఆదివాసీ యువజన సంఘాలు, పేసా కమిటీ సభ్యులు కార్యక్రమం లో పాల్గొనీ ఆ మహనీయునికి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు కుంజ నర్సింగరావు, పూనేం సందీప్ దొర, ఈసం రామస్వామి లు విజ్ఞప్తి చేస్తూ... కోరుకుంటున్నారు.

# కేవ్లా నాయక్ ఆశయాలను సాధిస్తాం

-నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి, అక్టోబర్ 8(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రామచంద్రపురం తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ మాలోతు కేవ్లా నాయక్ వర్ధంతిని పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య,మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి కోలాహలం కృష్ణంరాజు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి



పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య మాట్లాడుతూ పెద్దప్రజల పక్షాన నిరంతరం శ్రమించిన నాయకుడు మాలోతు కేవ్ల నాయక్ అని ఆయన ఆశయాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇరిగెల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కోట నాయక్, మాజీ సర్పంచ్లు కోలాహలం లక్ష్మీనరసింహారాజు, దొండపాటి కృష్ణయ్య, బత్తుల శంకరయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎల్లావుల నాగయ్య యాదవ్, ఇమ్మానుయేలు, భూక్య రాముడు, నవీన్ నాయక్, హరిచంద్ర నాయక్, హుస్సేన్ నాయక్, మాలోతు శంకర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి బైపాస్ రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



సంగారెడ్డి అక్టోబర్ 08(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం నుంచి బసవేశ్వర విగ్రహం వరకు చేపట్టిన బైపాస్ రోడ్డు విస్తరణ పనులను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మంగళవారం పరిశీలించారు. పనులు ఆలస్యం కావడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెట్లు, విద్యుత్ స్తంభాల వల్ల పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని హెచ్ఎండిఏ అధికారులు వివరించారు. అడ్డులు కరణ స్తంభాలు చెట్లు వచ్చినాయని చెప్పరాదని అన్నిటికి కలిపి మనము పనులు అప్ప చెప్పామని అలాంటప్పుడు పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. విస్తరణ పనులు తొందరగా పూర్తి చేయకపోతే వేరే కాంట్రాక్టు ఇవ్వవలసి వస్తుందని ఆయన కఠినంగా చెప్పారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

మఠంపల్లి, అక్టోబర్ 8(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమం జరిగినవి.అనంతరం నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పాల్గొన్నవారు నరసింహారెడ్డి పద్మా దంపతులు, నవీన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. దేవాలయం నిత్య అన్నదానంలో 60 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

# మొగుడంపల్లి మండల స్థానిక ఎన్నికలో బీజేపీ జెండాను ఎగిరేయడం ఖాయం



తెలంగాణ పత్రిక అక్టోబర్ 08,

జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండలంలో మాజీ జడ్పీటీసీ విజయమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ముఖ్య నేతలు మరియు మండల అధ్యక్షులు సతోలి శ్రీకాంత్ గారు మరియు బూత్ అధ్యక్షులు, మరియు మాజీ ఎంపీటీసీ లు మాజీ సర్పంచులు, బీజేపీ కార్యకర్తలు అందరూ పార్టీ బలోపేతం చేయాలనీ ఈ సారి బీజేపీని స్థానికంగా తెలంగాణ రాష్ట్రం మొత్తంలో గెలిపించుకోవాలని దిశ నిర్దేశం చేసినట్టు తెలిపారు.

# రైతుల కష్టాలపై స్పందించిన మలోత్ బాబు నాయక్



మఠంపల్లి, అక్టోబర్ 8(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మలోత్ బాబు నాయక్ రైతుల పక్షపాతిగా నిలస్తున్నారు ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా మంచ్యా తండాలోని రూపవత్ బాలకృష్ణ పొలం దగ్గర కాలువ ఆనకట్ట తెగిపోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజు నాయక్ ,మలోత్ బాబు నాయక్ ఆ విషయాన్ని వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఫోన్ ద్వారా ఆనకట్ట తెగిపోయిన విషయం గురించి చెప్పగానే మంత్రి అధికారులకు ఫోన్ చేసి చెప్పడంతో అధికారులు వెంటనే స్పందించి ఆనకట్ట కొలతలు తీసుకొని వెంటనే మరమ్మత్తులు చేపిస్తాం అని మంత్రి కి తెలియజేయడం జరిగింది. తండకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించే వ్యక్తి,ఇదే కాకుండా రైతుల తరఫున ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించి రైతులకు ఏ లోటు కలగకుండా చేసే వ్యక్తి,రైతుల సంక్షేమాన్ని మంచిని కోరే వ్యక్తి, తనకు ఏ పదవి లేకుండా రైతుల కోసం తండా అభివృద్ధి కొరకు అనేక విధంగా పాటుపడుతున్న వ్యక్తి మాలోతు బాబు నాయక్ తండా ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కుంటున్నాడు.

## వరి కొనుగోలు కేంద్ర లను ప్రారంభించిన అధికారులు



(తెలంగాణ పత్రిక రేగోడు అక్టోబర్ 8)

మండలంలోని చౌదర్పల్లి, కొత్తవాన్పల్లి, రేగోడు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం మండల అధికారులు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం అందించే మద్దతు ధర ఉంటుంది అని తెలిపారు రైతులు పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు, దళారు లను ఆశ్రయించి నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్తారెడ్డి, మండల వ్యవసాయ అధికారి జావిద్, ఐకెపి ఎపిఎం సాయిలు, ఐ కేపీ సిబ్బంది రాములు, కిష్టయ్య ఆయాగ్రామల రైతులు పాల్గొన్నారు.

## జంబిగి ( కే) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ లో చేరిక



తెలంగాణ పత్రికా అక్టోబర్08

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలో జంబిగి ( కే) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాపు సంగారెడ్డి పార్టీ విధానాలు నచ్చక బిఆర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగింది కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తుకారాం, ఒగ్గు రమేష్,రాజు, తిరుమల శ్రీకాంత్, ఎంపీటిసి అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## మఠంపల్లిమండలానికి చేరిన యూరియా



మఠంపల్లి, అక్టోబర్ 8(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలానికి దాదాపు 2400 మెట్రిక్ టన్స్ యూరియా రావడం జరిగిందని మండల వ్యవసాయఅధికారి శ్రీనివాస్ తెలిపారు.బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన రివ్యూ సమావేశం లో ఆయన మాట్లాడుతూ మరో 150 టన్నుల యూరియా ఈ వారంలో రాబోతుంది,రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఇకముందు కూడా విడతలవారీగా యూరియా రావడం జరుగుతుందని రైతులు ఎవరు కూడా వచ్చే సీజన్ కోసం యూరియా కొనుగోలు చేసి నిలువ చేసుకోకూడదన్నారు. అదేవిధంగా యూరియా నిల్వ వల్ల గడ్డ కట్టడమే కాకుండా దానిలో నత్రజని శాతం తగ్గిపోతుందన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మంగ పిఎసిఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ బానోతు బాబు నాయక్, సీఈఓ తిరుపయ్య ఏఈవోలు పాల్గొన్నారు.

## నీట్ లో ర్యాంకు సాధించి MBBS సిట్ సాధించిన క్రాంతిర్మయి ఘనమైన సన్మానం



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 08 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని చెందిన ఏట్టెం రమేష్ టీచర్ దంపతుల కూతురు క్రాంతిర్మయి నిట్ లొ ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సిట్ సాధించిన సందర్భంగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఇలాంటి వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరడం జరిగింది తలమడుగు ఎక్స్ జెడ్ పి టి సి గోక గణేష్ రెడ్డి,బోథ్ ఆత్మ ఛైర్మెన్ రాజు యాదవ్,మాజీ ఎంపీటీసీ కురుమే మహేందర్, తలమడుగు మాజీ మండల అధ్యక్షుడు కళ్యాణం రాజేశ్వర్ మాజీ ఎంపీటీసీ లు వెంకన్న యాదవ్ అలాగే కాంగ్రెస్ నాయకులు బారే నాగేందర్, షేక్, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్-19 కబడ్డీ పోటీలకు ఎంపికైన ఎం.జె.పి కూసుమంచి గురుకుల విద్యార్థి

(తెలంగాణ పత్రిక)అక్టోబర్ 8కూసుమంచి

సర్దార్ పటేల్ స్టేడియం లో నిర్వహించిన జిల్లా స్థాయి యస్.జి.ఎఫ్ కబడ్డీ పోటీల్లో ఎం.జె.పి కూసుమంచి విద్యార్థి ఎన్.సాయికృష్ణ 10వ తరగతి, అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఈ పోటీల్లో విజయం సాధించి, మహబూబాబాద్ ఈ నెల 10,11,12 తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర అంతర్జిల్లాల అండర్-19 కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా BC గురుకుల ఆర్సిఓ శ్రీ సి.హెచ్



రాంబాబు మాట్లాడుతూ "ఈ విజయం విద్యార్థులకు ప్రేరణాత్మకమైంది. క్రీడలలో కృషి, పట్టుదలతో రాణించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిభ కనబరుస్తారని నమ్మకం ఉంది." అని అన్నారు. ప్రిన్సిపాల్ పేరబోయిన మల్లయ్య, పీఈటీ నరసింహ తో పాటు ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది అందరూ విద్యార్థి సాయికృష్ణ ని అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## చరిత్ర మరవని యోధుడు కొమురం భీం 85వ వర్ధంతి

-ఆదివాసి గిరిజన ప్రజలు మన్యం వీరుడి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి రాయి సెంటర్,కొమురం భీం కమిటీఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు...

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 08:-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ గ్రామంలో ఆదివాసి గిరిజన ప్రజలు మన్యం వీరుడు కొమరం భీమ్ వర్ధంతిని బుదవారం ఘనంగా నిర్వహించారు. చరిత్ర మరవని యోధుడు కొమరం



భీమ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయి సెంటర్ సార్మెడి పేందూర్ సుంగు, ఉప సార్మెడి అర్క సెడ్మరావ్, కొమురం భీం కమిటీ అధ్యక్షులు కుంరం గణపతి, నైతం మనిక్ రావ్, బైరి లచ్చన్న, సిడాం రాంపల్క, కోడప రామరావ్, కనక సితారం, చిక్రం లక్ష్మిన్, మడావి గంగారాం, కోట్నక్ సూర్యబాన్, ఆత్రం బాపూరావు, ఆత్రం యదోరావ్, చిక్రం జంగు, తోడసం భీంరావు, చిక్రం చందు, కుంరం బారిక్ రావ్, తోడసం అమృత్ రావ్, చిక్రం అచంత్ రావు, ఆత్రం కిషన్, పేందూర్ సుదాకర్, ఆత్రం నగేష్, తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## లిప్పన్ కళారూపానికి ఆధునికత - గీతం నెక్సెస్ 2025లో సృజనాత్మకత, సంస్కృతి, సహకార వేడుక

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ బుధవారం నిర్వహించిన "నెక్సెస్ 2025" కార్యక్రమం సృజనాత్మకత, సంస్కృతి, సహకారానికి కొత్త దిశ చూపింది. ఈ వేడుకలో శతాబ్దాల నాటి లిప్పన్ కళారూపం ఆధునిక రూపంలో వెలుగొందింది. సాంప్రదాయ కళను సమకాలీన డిజైన్ సున్నితత్వాలతో మిళితం చేస్తూ, విద్యార్థులు వారసత్వాన్ని నూతన అర్థాలతో పునర్భావన చేశారు. దేశవ్యాప్తంగా ఎనిమిది కళాశాలల నుంచి వచ్చిన 55 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ ఆలోచనలను, సృజనాత్మకతను పంచుకున్నారు. సాంప్రదాయ చేతిపనుల సాధారణ



అన్వేషణగా ప్రారంభమైన ఈ కార్యక్రమం, ఆవిష్కరణ, బృంద కృషి, కళాత్మక వ్యక్తీకరణలతో నిండిన సృజనాత్మక వేదికగా మారింది. రోజంతా స్కెచ్‌బుక్లు సంక్లిష్టమైన నమూనాలతో వికసించగా, విద్యార్థుల నైపుణ్యంతో గాలికి ఎండిన బంకమట్టి లిప్పన్ కళారూపంలో కొత్త జీవం పొందింది. వర్ధమాన వాస్తుశిల్పులు శతాబ్దాల నాటి ఈ కళారూపాన్ని ఆధునిక స్పర్శతో మలిచారు. కార్యక్రమం మొత్తం ఊహాశక్తి, శక్తి, సహకార స్ఫూర్తితో నిండిపోయింది. పాల్గొన్నవారు తమ ఆలోచనలను పంచుకోవడం ద్వారా, నేటి నిర్మాణ మరియు కళా ప్రపంచంలో సాంప్రదాయ మూలాలు కొత్త అర్థాలను పొందవచ్చని నిరూపించారు.ఈ వేడుకను వీక్షా నోముల (యూనిట్ సెక్రటరీ, III సంవత్సరం), జక్కిడి అద్వయ స్ఫూర్తి (యూనిట్ డిజైనర్, II సంవత్సరం)లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రుతి గావ్లి సమన్వయం చేశారు.

## భారతి నగర్ డివిజన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

భారతి నగర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ శాఖ, శానిటేషన్ శాఖలతో కలిసి జరుగుతున్న పనులు మరియు డివిజన్‌కు సంబంధించిన వివిధ సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి శానిటేషన్ శాఖ అధికారులకు పార్కులలో గ్రీన్ వ్యర్థాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, అలాగే పబ్లిక్ ప్రదేశాల్లో చెత్త పాయింట్లు తొలగించాలని ఆదేశించారు. మాక్ సొసైటీ కమ్యూనిటీ హాల్



పనులు వేగవంతం చేయాలని, ఎల్ఐజి మెయిన్ రోడ్, ఎంఐజి కమ్యూనిటీల కమ్యూనిటీ హాల్ పనులపై ఇప్పటికే ప్రతిపాదనలు ఉన్నప్పటికీ ఇంకా పెండింగ్‌లో ఉన్న విషయంపై ఇంజనీరింగ్ శాఖ అధికారులను వివరాలు అడిగారు. అలాగే మెడికల్ ఆఫీసర్‌కి ఉపయోగంలో లేని మొబైల్ టాయిలెట్స్‌ను తొలగించమని, అవసరమైతే ఆ సొసైటీలు వాటిని నిర్వహించవచ్చని సూచించారు. ఇంజనీరింగ్ శాఖను అవసరమైన చోట గుంతలు పూడ్చే పనులు తక్షణం చేపట్టాలని ఆదేశించారు. చివరిగా, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్ని పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డిఇ దేవేందర్, ఏఈ ఫాజాన్, మెడికల్ ఆఫీసర్ విజయరామారావు, సానిటరీ సూపర్వైజర్ కేశవ్, సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సాయి స్వస్థ వెల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో వ్యాధి నిర్ధారణ శిబిరం

-పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8

సాయి స్వస్థ వెల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో పుట్టుకతో వచ్చే హృదయ సంబంధ వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ప్రారంభించారు. గుండెకు సంబంధించిన సమస్యలను 2డి ఎకో ద్వారా పరీక్షించి చికిత్స అవసరం ఉన్న వారిని సిద్దిపేట లోని శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స అందించనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గుండె ఆపరేషన్లు చాలా ఖర్చుతో కూడుకున్నవని పేద ప్రజలు ఆపరేషన్లు చేయించుకునెంత స్తోమత ఉండదని




అన్నారు. ఈ పరిస్థితుల్లో సాయి స్వస్థ వెల్ నెస్ ఆధ్వర్యంలో గుండె సంబంధిత నిర్ధారణ పరీక్షలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సత్య సాయి వారి ఆధ్వర్యంలో సిద్ధిపేట జిల్లా కేంద్రంకు సమీపంలోని కొండపాకలోని ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా వైద్య పరీక్షలు,ఆపరేషన్లు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకుగాను ఆ సంస్థ నిర్వాహకులను,స్థానిక సాయి స్వస్థత వెల్ నెస్ సెంటర్ బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తో పాటుగా కొండపాక ఆసుపత్రి నిర్వహణ ప్రతినిధి శర్మ,ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డా. హేమంత్, డా. శ్రీనివాస్ రెడ్డి, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్, జగిత్యాల సాయి స్వస్థత వెల్ నెస్ సెంటర్ ప్రతినిధులు కోటగిరి శ్రీనివాస్, పాల్తెపు భూమేశ్వర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈజీ మనీ ఆశతో టాస్క్ మోసానికి బలైన టెక్కీ

-54 లక్షల నష్టపోయిన హెచ్‌సీఎల్ ఉద్యోగి - సైబర్ వలలో మరో బలి

పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

సైబర్ మోసాలపై పోలీసులు నిరంతరం హెచ్చరికలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రజలలో, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులలో అప్రమత్తత పెరగడం లేదు. అధిక లాభాల ఆశతో ఆన్‌లైన్ వలలో పడిపోతూ తమ కష్టార్జిత సొమ్మును కోల్పోతున్నారు. ఇటీవల పటాన్‌చెరులో మరో ఘటన చోటు చేసుకుంది. హెచ్‌సీఎల్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ ప్రణీత్ ప్రణవ్ నైట్‌వుడ్‌లో నివసిస్తున్న సందీప్ రెడ్డి అనే వ్యక్తి రూ.54 లక్షలు సైబర్ నేరగాళ్లకు కోల్పోయాడు. గత నెల 15న ప్రీతి



శర్మ అనే మహిళ వాట్సాప్ ద్వారా పరిచయం అయ్యింది. కొన్ని బ్రాండ్లకు రేటింగ్ ఇస్తే డబ్బు సంపాదించవచ్చని చెప్పి టెలిగ్రామ్ గ్రూప్‌లో చేర్చింది. ప్రారంభంలో చిన్న టాస్క్‌లు పూర్తి చేసినందుకు రూ.5,000 బహుమతిగా అందింది. దీంతో విశ్వాసం పెంచుకున్న సందీప్ రెడ్డి, పలు సార్లు పెట్టుబడులు పెట్టాడు ు రూ.5,000, రూ.59,500, రూ.7.14 లక్షల చొప్పున మొత్తంగా రూ.54,67,488 వరకు చెల్లించాడు.తర్వాత లాభం పేరుతో రూ.70 లక్షలు చూపించగా, విత్‌డ్రా కోసం అదనంగా రూ.8 లక్షలు చెల్లించాలంటూ మోసగాళు ఒత్తిడి చేయడంతో తాను మోసపోయానని గ్రహించాడు. వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి, పటాన్‌చెరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# జస్టిస్ గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము

**-దాడికి పాల్పడిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్**

పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 08 (తెలంగాణ పత్రిక)



భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడికి నిరసనగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన ప్రదర్శన చేశారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ,భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావిస్తున్నామని ఇంతటి దుర్మార్గమైన చర్యకు పాల్పడిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఆర్ఎస్ఎస్ స%శీ%గ్ పరివార్ శక్తులు అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తికే భద్రత లేక పోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద శక్తులు పెట్రేగిపోతున్న వేళ రాజ్యాంగం ప్రమాదంలో పడిందని రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని వారు అన్నారు. సనాతన ధర్మం అంటూ సనాతన వాదులమంటూ భారతదేశంలో అరాచకాలకు ఆర్ఎస్ఎస్ కేర్ ఆఫ్ అడ్రస్ గా మారిందని దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి హోంశాఖ మంత్రి దీనిపై చర్యలు తీసుకున్నట్లయితే భారతదేశ వ్యాపితంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సదానందం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మార్కపురి సూర్య జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆరేపల్లి మానస్ కుమార్, రేణిగుంట్ల ప్రీతం,కల్లేపల్లి నవీన్ పార్టీ ప్రజాసంఘాల నాయకులు మాచర్ల అంజి ,కల్లేపల్లి శంకర్, కల్లేపల్లి రవి,బొంకూరి ఎల్లయ్య, జోగుల రామస్వామి,సాయి, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన BRS నాయకులు

**-బజహరత్నూర్ మండలంలోని డిగ్నూర్,గిర్నూర్,బోస్రా, గంగాపూర్,గ్రామానికి చెందిన దాదాపు 30 మంది ఆడే గజేందర్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 08 :-



బోథ్ నియోజకవర్గం లోని నేరడిగొండ పట్టణ కేంద్రంలో క్యాంప్ కార్యాలయంలోబుధవారం రోజునా బజార్హత్నూర్ మండలంలోని డిగ్నూర్, గిర్నూర్, బోస్రా, గంగాపూర్, గ్రామానికి చెందిన దాదాపు 30 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే , ఆడే గజేందర్ గారితోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంగ్యేమ పథకాలు పేదవారికి చేరుతున్నాయి అని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు... చేరిన వారిలో సురేఖరాథోడ్ , ప్రకాష్ రాథోడ్ గొల్లనాగునర్సయ్య (వైస్) కొమురంరాము ,అదుముల నగేష్ , అడెల్లు, శేషారావు సంతోష్, బాలాజీ ,సంజు ,శేషరావు , కృష్ణ, రాంజీ పటేల్ , మంతుపటేల్, శశికాంత్ , వినోద్ , నాగనాథ్ పటేల్ దాదాపు 30 మంది చేరారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి రేవంతన్న నాయకత్వంలో పనిచేయాలని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా ముందు కెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, నేరడిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడే వసంతరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి , పాక్స్ డైరెక్టర్ గవ్వలరాజు, జాదవ్ గణేష్, రాథోడ్ రమేష్ ,రామకిషన్, మల్లెపూల నారాయణ, గవ్వల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన

**- నాళాల ఆక్రమణలు తొలగించాలని ఆదేశం...**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 08:



ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తూముకుంట మున్సిపాలిటీ లో పర్యటించారు.దేవరాయాంజాల్ విలేజ్ లో సర్వే నంబర్ 135, 136లలో రహదారిలో ఆటంకాలు కలిగిస్తున్న వివాదంపై హై కోర్టు ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.అదే మార్గంలో కొత్తగా కోర్టు భవనం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వస్తున్న క్రమంలో రహదారిని వెంటనే పునరుద్ధరించాలని స్థానిక మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అనంతరం దేవరాయాంజాల్ విలేజ్ లోని వరద కాలువ ఆక్రమణలను పరిశీలించారు.

**-వరద కాలువ వాస్త వెడల్పు ఉండేలా...**

తుర్కవాణి కుంట నుంచి దేవరాయాంజాల్ చెరువుకు వెళ్లే వరద కాలువ కబ్జా కావడంతో 4 కాలనీలు నీట మునుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేసారు.గ్రామ రికార్డ్స్, సర్వే ఆఫ్ ఇండియా,ఎన్ఆర్ఎస్ సి మ్యాపుల ఆధారంగా గతంలో ఎంత విస్తీర్ణంలో ఉండేదో చూసి.ఆక్రమణలు తొలగించి వరద కాలువను పునరుద్ధరించాలని హైడ్రా కమిషనర్ ఆదేశించారు. తర్వాత తూముకుంట విలేజ్ లోని వాసవి సుచిర్ ఇండియా లేపుట్లో నాలాకుంచించుకు పోవడాన్ని హైడ్రా కమిషనర్ పరిశీలించారు. దేవరాయాంజాల్ చెరువు, పోతాయిపల్లి చెరువు నుంచి గుండ్లకుంట చెరువుకు వెళ్లే వరద కాలువ వాస్తవ వెడల్పు కొనసాగించ కుండా నిర్మించడాన్ని పరిశీలించారు.9 మీటర్ల వెడల్పుతో ఉండాల్సిన నాలా 2 మీటర్లకే పరిమితం చేయడం వల్ల అదే వెంచర్లోని ప్లాట్లతో పాటు పై భాగంలో ఉన్న నివాసాలు కూడా మునిగిపోతున్నాయని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.ఇటీవల వర్షాలకు నీట మునిగిన వీడియోలు చూపించారు.ఓపెన్ నాల ఉండాల్సిన చోట పైపులు వేయడంతో ఈ సమస్య తలెత్తిందని అధికారులు చెప్పారు. ఇరిగేషన్, హెచ్ఎండిఏ,మున్సిపాలిటీ అధికారులతో పాటు వెంచర్ యజమానులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం చూపుతామని కమిషనర్ హామీ ఇవ్వడంతో స్థానికులు ఊరట చెందారు. హైడ్రా అదనపు కమిషనర్ ఎన్.అశోక్ కుమార్,హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య తో పాటు హైడ్రా అధికార కమిషనర్ రంగనాథ్ వెంట ఈ పర్యటనలో ఉన్నారు..

# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 8.




బోధన్ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని పి ఆర్ టి యు భవన్లో విద్యార్థి సంఘా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు విద్య రంగ సమస్యలపై అనేక విషయాలను చర్చించడం జరిగినది ముఖ్యంగా బోధన్ పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల వేధింపు ఎక్కువైందని దోపిడి కి హద్దు అదుపు లేకుండా పోయిందని సందర్భంగా చర్చించడం జరిగింది ఫీజుల దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని చర్చించడం జరిగింది ఫీజులు చెల్లించుటకు కట్ ఆఫ్ డేట్ లని పెట్టి విద్యార్థులకు వేధించడం సమంజసం కాదని అన్నారు స్కాలర్షిప్, రియాబర్స్మెంట్ రాలేదని క్లాస్ రూమ్ లో నుండి బయటకు పంపడం చేస్తే ఏమాత్రం సహించేది లేదని తేల్చి చెప్పారు ప్రవేట్ విద్యాసంస్థల్లో ఫీజులో దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకోవడం జరిగింది ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారి అండ ఉన్నదని మాకు ఎవరు ఏమి చేయలేరని కొందరు విద్యాసంస్థల యాజమాన్యాలు విర్రవీగుతున్నాయని వారిని చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది అంతేకాకుండా బోధన్ లో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ భవనాల అద్దె బిల్లులు చెల్లించాలని, పక్క భవనాలను నిర్మించాలని ,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని తదితర అంశాలపై ఉద్యమ కారాచరణకి తీర్మానించడం జరిగింది విద్యారంగ సమస్యలపై ఎమ్మెల్యే గారు దృష్టి కేంద్రీకరించాలని ఈ సందర్భంగా వారిని కోరారు అలాగే గత 20 సంవత్సరాలుగా ఆంధ్రప్రభ విలేకరిగా సేవలందించిన ఉమాకాంతన్నకి మౌనం పాటిస్తూ నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు , బాల్ రాజ్,గౌతమ్ కుమార్, సంజయ్ ,సాయికుమార్ ,మౌనిక మోసిన్ , సంతోష్, రాజేందర్ , రాజన్న , జనార్దన్ , శ్రీకాంత్ ,సతీష్, నరేష్, ప్రతాప్, నరేందర్, నాతో పాటు వామపక్ష నాయకులు శంకర్ గౌడ్ వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు గాయత్రి విద్యార్థులు ఎంపిక



పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 08 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల7 వ తేదీ రోజున జరిగిన జూనియర్ నెట్ బాల్ పోటీలలో పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు కే.తనీష్ (9వ తరగతి),జి.సాయి చరణ్ రెడ్డి,ఈ. జశ్వంత్ రావు (8వ తరగతి) సత్తా చాటారు.ఈ నెల 9,10 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు.ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థులను అభినందించి క్రీడల పట్ల ఆసక్తి ,నైపుణ్యాలు ఉన్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొనే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# అధికారుల నిర్లక్ష్యం.. మంచినీరు వృధా

కూకట్పల్లి అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక)



వివేకానందనగర్ డివిజన్ కమలప్రసన్ననగర్ మెయిన్ రోడ్ లో గత పది రోజుల నుండి మంచినీటి వృధాగా పోతుంది. దీనిపై స్పందించిన వివేకానందనగర్ 122 డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి గత నాలుగు రోజుల నుండి అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ వారు సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారు. నీరు వృధాగా పోవడం వల్ల పక్కనే ఉన్న కమల ప్రసన్న నగర్ రోడ్లు మొత్తం నీటితో బురదమయమై దోమల బెడద ఎక్కువవుతుందని ప్రజలు వాపోతున్నారు. స్థానిక కార్పొరేటర్ రోజాదేవి కనీసం సమస్యపై స్పందించడం లేదు. ఎమ్మెల్యే గాంధీ నివాసం ఉంటున్న డివిజన్ అభివృద్ధి బాటలో నెంబర్ వన్ గా ఉండాలి కానీ వివేకానందనగర్ డివిజన్ లో మాత్రం డ్రైనేజీ సమస్య, మంచినీటి సమస్య ,దోమల సమస్య , చెత్త కుప్పల సమస్య తీవ్రంగా ఉంది. శేర్లింగంపల్లి అభివృద్ధి పదంలో అద్దాలమేడగా తీర్చిదిద్దామని చెప్పుకోవడం సరైందికాదన్నారు. ఎమ్మెల్యే శేర్లింగంపల్లి అభివృద్ధి చేస్తున్నామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఈ సమస్యను తొందరగా పరిష్కరించకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని డివిజన్ అధ్యక్షులు డాక్టర్ వంశీరెడ్డి తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**-బిజెపి పార్టీ అయోధ్యాపురం నాయకుల ఆధ్వర్యంలో**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, అయోధ్యాపురం గ్రామానికి చెందిన పడిగే భద్రయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న అయోధ్యాపురం బిజెపి పార్టీ నాయకులు, వారి స్వగృహానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు గుండె ధైర్యాన్నిచ్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తధానంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా మూడు వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ అయోధ్యాపురం గ్రామ అధ్యక్షుడు బూరుగు సాయి కుమార్ గౌడ్, ముత్యం సురేష్ గౌడ్, పూజారి అజయ్ కుమార్ గౌడ్, గంధసిరి దిలీప్ గౌడ్, అనంతుల సందీప్ గౌడ్, అనపురం శ్రీకాంత్ గౌడ్ తెలుగుదేశం పార్టీ గూడూరు మండల నాయకుడు ముత్యాల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల పేటలో పొలంబాట చేపట్టిన విద్యుత్ అధికారులు

**-వీణవంక సెక్షన్ ఏ ఈ సురేశ్వర చారి..**

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 8( తెలంగాణ పత్రిక ).



వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో వీణవంక సెక్షన్ ట్రాన్సకో ఏ ఈ సురేశ్వర చారి ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ అధికారులు పొలంబాట నిర్వహించారు. గ్రామంలోని వ్యవసాయ బాగుల వద్ద వంగిన పోల్ ల ను సరి చేయుట, లూజు లైన్లను సరి చేయడం, వోల్టేజ్ లేకుండా విద్యుత్తు లైన్లను సరిచేయడం, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించడం, రైతులు వ్యవసాయ బావుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

## జిపి యూనియన్ మహాసభను జయప్రదం చేయండి



వీణవంక ప్రతినిధి,అక్టోబర్ 08( తెలంగాణ పత్రిక)
హుజురాబాద్ లో ఈ నెల 12 తేదీన జరిగే జిపి యూనియన్ జిల్లా ఐదో మహాసభను జయప్రదం చేయాలని వీణవంక మండల కేంద్రంలో మంగళవారం కరపత్రం ఆవిష్కరించారు.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ..పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరంపోరాడుతున్నటువంటి, సందర్భంలో ఇప్పటికీ కొన్ని హక్కులుసాధించుకున్నప్పటికీ, ఇంకా కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికులకు నేరుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకువచ్చి, 60 నెంబర్ జీవో అమలు చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి, దాసారపు వెంకటేష్, కార్మికులు, దాసారపు రాజక్క, లక్ష్మి, మల్లయ్య శంకర్ శ్రీను, కొమురయ్య, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం



పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 08 (తెలంగాణ పత్రిక)
సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయములో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ ఫేర్ వారి ఆద్వర్యంలో మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాలు దుర్వినియోగ నివారణ పై వాటి డిమాండ్ తగ్గించే కార్యక్రమం మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమము నివారించుటకై మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ ఆద్వర్యంలో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ అలిమోద్దీన్ సిబ్బంది ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-వీణవంక లో మహిళా బ్లూ కోల్ట్ ప్రారంభం..

-జమ్మికుంట రూరర్ సీఐ లక్ష్మీనారాయణ..



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 8( తెలంగాణ పత్రిక).
వీణవంక మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద మంగళవారం సాయంత్రం జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కరీంనగర్ సిపి సూచనతో నారీశక్తి అనే నినాదంతో మహిళ పోలీస్ సిబ్బందిని భాగస్వామ్యం చేస్తూ,మహిళా పోలీస్ సిబ్బందిని బ్లూ కోల్ట్,వివిధ బందోవస్తు లలో నారీశక్తి నినాదంతో నూతనంగా మహిళా పోలీస్ బ్లూ కోల్ట్ ను ప్రారంభించారు. ప్రజలను ఉద్దేశించి సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..సమాజంలో నారీశక్తి బలోపేతానికి, మహిళ రక్షణకై మహిళా బ్లూ కోల్డ్ ను ప్రారంభించడం జరిగిందని, మహిళల పై జరుగుతున్న అఘాత్యాలను అరికట్టడానికి, మహిళా బ్లూ కోల్ట్ ఎంతగానోపకరిస్తుందన్నారు. అలాగే ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులు ఓటిపిలు చెప్పవద్దని, సైబర్ నేరగాళ్లు రాత్రి సమయంలో మన వివరాలు తెలుసుకొని, మన ఖాతాలో డబ్బులు కాజేస్తున్నారని, ఎవరికి మీ వివరాలు చెపొద్దని,సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేయాలని,ఎవరినైనా ఇబ్బందులకు గురిచేస్తే అడ పిల్లలు భయపడకుండా, మహిళా బ్లూ కోల్ట్ కు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ అవగాహన లో ఏసై ఆవుల తిరుపతి, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో ఒకరి అరెస్ట్

దేవరుప్పుల, అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక):
వ్యక్తిపై దాడి చేసిన కేసులో పోలీసులు ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సింగరాజు పల్లి గ్రామానికి చెందిన వారాల మల్లేష్ అదే గ్రామానికి చెందిన పడకంటి బ్రహ్మాచారి అనే వ్యక్తిని సెప్టెంబర్ 23న కర్రతో దాడి చేయడంతో అతని చేయి విరిగినది. బ్రహ్మాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఇట్టి విషయంలో బుధవారం వారాల మల్లేష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు మల్లేష్ ను కోర్టులో హాజరు పరిచారు. ఇందుకు గాను కోర్టు మల్లేష్ కు రిమాండ్ విధించినట్టు ఎస్సై సృజన్ కుమార్ వెల్లడించారు.

# ఉండవల్లి నివాసంలో ఖమ్మం టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)
ఖమ్మం నగరం : తెలంగాణ తెలుగుదేశంపార్టీ కీలక నాయకులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో పార్టీ పరిస్థితులు, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో టీడీపీ స్థితిగతులు, నాయకుల సమన్వయం, కేడర్ చైతన్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు, జిల్లాలో పార్టీని మరింత బలపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రతి గ్రామంలో టీడీపీ పతాకం ఎగరాలన్నదే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు, విజయాలు మరింత బలంగా ప్రతిధ్వనించేలాగా కృషి చేయాలని అన్నారు, పార్టీ పునరుజ్జీవనానికి కొత్త వ్యూహాలతో ముందుకు సాగాల్సిన సమయం వచ్చిందని చంద్రబాబు స్పష్టం



చేశారు, ఈ సమావేశంలో చంద్రబాబు ఖమ్మం జిల్లా నాయకుడు వనమా వాసును ప్రత్యేకంగా అభినందించారు. ఖమ్మం జిల్లాలో టీడీపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తూ కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపుతున్న వాసు కృషిని సీఎం ప్రశంసించారు, ఖమ్మం రాజకీయాల్లో టీడీపీకి తిరిగి ఊపునివ్వడానికి వాసు చూపుతున్న కృషి గమనించదగ్గదని తెలిపారు, పార్టీ కోసం వాసు చేస్తున్న కృషి కొనసాగించాలని సూచించారు. వాసు చేపడుతున్న కార్యక్రమాలు స్థానిక స్థాయిలో జరుగుతున్న మార్పులను వాసిరెడ్డి రామనాదం, కూరపాటి వెంకటేశ్వర్లు, తదితర నేతలు చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో టీడీపీ బలోపేతానికి కేడర్ పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు, వాసును తనతో నిరంతరం టచ్‌లో ఉండాలని పార్టీ కార్యక్రమాలపై నేరుగా సమాచారం పంచాలని సూచించారు ఈ భేటీ టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది, ఖమ్మం జిల్లాలో టీడీపీకి ఇది కొత్త ఊపునిచ్చే పరిణామంగా నేతలు భావిస్తున్నారు, చంద్రబాబు సూచనలతో ఖమ్మం జిల్లాలో పార్టీకి నూతన జోష్ వచ్చిందని టీడీపీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# కామారెడ్డి జిల్లాలో వరద నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

కామారెడ్డి ,అక్టోబర్ 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాలను భారీవర్షాలు అతలాకుతలం చేశాయి. వేల ఎకరాల్లో పంటనష్టం జరిగింది. రైతాంగాన్ని వరదలు కోలుకోలేని విధంగా దెబ్బ తీశాయి. ఈ మేరకు వరద ప్రాంతాల్లో పర్యటించేందుకు కేంద్ర బృందం బుధవారం భిక్కనూరుకు చేరుకుంది. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బృంద సభ్యులకు స్వాగతం పలికారు. చెరువులు, రహదారుల పరిశీలన..కేంద్ర



బృందం సభ్యులు మండలంలో తెగిపోయిన చెరువులు, ధ్వంసమైన రహదారులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులు, స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సైతం నష్టం జరిగిన తీరును వివరించారు. అయితే మధ్యాహ్నం ఒంటి గంటకు కేంద్రం బృందం అధికారులు కామారెడ్డి పట్టణానికి చేరుకోనున్నారు. జీఆర్ కాలనీలో జరిగిన విధ్వంసాన్ని పరిశీలించనున్నారు. అలాగే కలెక్టరేట్లో ఫొటో ఎగ్జిబిషన్, వీడియో ప్రజంటేషన్ను కేంద్ర బృందం తిలకించనుంది.

# నేడు అంతర్జాతీయ తపాల దినోత్సవం

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య
కామారెడ్డి, అక్టోబర్ 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
తపాల వ్యవస్థ మన జీవితం లో భావోద్వేగ బంధాలకు సమాచార ప్రాప్తికి వాణిజ్యా నికి ముఖ్యమైన మాధ్యమం. డిజిటల్ యుగంలో తపాలా సేవలు తమ విలువలను నిల బెట్టుకుంటున్నాయి. అంతర్జా తీయ తపాలాదినోత్సవంమన కు ఆనిబద్ధత సేవాభావాన్ని గుర్తుచేస్తుంది ఈరోజుఅంతర్జా తీయత పాలాదినోత్సవం.1874 అక్టోబర్ 9న స్విట్జర్లాండ్ లో ని బెర్న్ పట్టణంలోని యూని వర్సల్ పోస్టల్ యూనియన్ స్థాపించబడింది.ఈ సంస్థ స్థాప నతో ప్రపంచంలోని దేశాలు ఒకే విధమైన తపాల వ్యవస్థ కు చేరాయి .1969 లో టోక్యో లో జరిగిన యూపీయూ సమా వేశంలో అక్టోబర్ 9న ప్రపంచ తపాలా దినోత్సవం ప్రకటించా రు.తపాలా సేవల ప్రాధాన్యత మనిషి జీవితంలో అత్యంత కీలకపాత్ర పోషించింది.ఆధునిక కమ్యూనికేషన్ పద్ధతి లేక ముందు తపాలే వ్యక్తి భావాలు వార్తలు సంతోషం బాధలు పంపే ప్రధాన సాధనం.అక్షరాల ద్వారా బంధాలను పెంచిమను షులను దగ్గర చేసింది.గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కూడా తపా లా వ్యవస్థ ప్రజలకు ముఖ్యమై న సేవా కొనసాగుతుంది.



తపా లా శాఖ కేవలం లేఖలు పంప డమే మాత్రమే కాదు డబ్బు పంపిణీ, బీమా సేవలు,సేవింగ్ అకౌంట్ ,లో పార్సిల్ డెలివరీ, సామాజిక పెన్షన్ల పంపిణీ వంటివి అంది స్తుంది. భారతదేశ తపాల వ్యవ స్థను మనంగమని స్తే ప్రపంచంలోనే అతిపెద్ద తపాలా నెట్వర్కులలో ఒకటి 1854లో లార్డ్ డాల్హౌసి కాలం లో నే ఇది అధికారికంగాప్రారం భమైంది. భారత్ దేశంలోని ప్ర తి గ్రామానికి తపాలా శాఖలు చేరుకోవడం ద్వారా ప్రభుత్వం ప్రజలతో నేరుగా సంబంధం కలిగి ఉంటుంది.అంతర్జాతీయ తపాలా దినోత్సవం జరుపు కోవడం వెనుక ముఖ్య ఉద్దేశా లు తపాలా ఉద్యోగుల కృషిని గుర్తించడం కమ్యూనికేషన్ రంగంలో తపాలా వ్యవస్థ చేసి న సేవలను స్మరించుకోవడం యువతలో లేఖల ద్వారా అనుబ ంధాలను పెంపొందించే అవశ్యకతను చేర్చడం, తపా లా రంగంలో నూతన సాంకేతి క పరిచయం చేయడం,తపాల వ్యవస్థ గతంలో మనిషి మనుషుల మధ్య అనుబంధానికి ప్రతికటా నిలిచింది ఇప్పటికే డిజిటల్ యుగం లో



కూడా తపాలా సేవలు తమ విలువలను కోల్పోలేదు అంతర్జాతీయ తపాల దినోత్సవం మనకు సమాచారం మార్పిడి ఎంత ముఖ్యమో గుర్తు చేస్తుంది ఇది మనలోని సాంప్రదాయం విలు వలను నిలబెట్టడం సేవా భా వాన్ని గుర్తు చేయడం వంటి అంశాలను నేర్పుతుంది . తపా ల దినోత్సవం లేఖలతో బంధాలు సేవలతో సమాజమని చెప్పవచ్చు. సాంకేతిక మార్పు లు రాక ముందు భారతదేశం లో 15 పైసల కార్డు మరియు ఇన్ ల్యాండ్ లెటర్ చాలా ప్రసిద్ధి చెందినది.నేటి తరం పిల్లలకు పోస్ట్ కార్డ్ తెలవదు గ్యాలరీలో పెట్టి చూపించవ లసిన పరిస్థితి ఏర్పడింది పోస్టల్ శాఖ ఈ బాధ్యతను తీసుకొని గత నుంచి వర్తమా నం వరకు అందిస్తున్న సేవల ను విద్యార్థి లోకానికి పరిచ యం చేయాలి.పోస్టల్ శాఖ ప్రత్యేక పోస్టల్ స్టాంప్ లను విడుదల చేస్తుంది.తపాల బిల్లుల సేకరణ ఒక హాబీగా కూడా ఉంటుంది.ఒక దేశ సాంస్కృతిక, చరిత్ర,భౌగోళిక సాంకేతిక అభివృద్ధి స్పష్టం అవుతుంది.

# వరి పంటకు పిలక తొడిగే దశలో చర్యలు

- రైతులకు పత్తి సిసిఐ లో అమ్ముకోవడం కోసం కిసాన్ కాపాస్ యాప్ లో రిజిస్ట్రేషన్

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 08:
ఏన్కూర్ మండల వ్యవసాయ అధికారి ఏ నరసింహారావు ఏనుకూరు మండలంలోని జన్నారం, ఆరి కాలపాడు, కేసు పల్లి గ్రామాలలో బుధవారం నాడు వరి క్షేత్రాలను సందర్శించి బ్యాక్టీరియా ఆకు ఎండు తెగుళ్లను అక్కడక్కడగుర్తించారు. బ్యాక్టీరియా ఆకు ఎండు తెగుళ్ల వలన పిలక తొడిగే దశలో ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి వాటి చుట్టూ డాగు మచ్చలు మొదలై అంచుల వెంబడి అలలు మాదిరిగా పైనుండి క్రమేపి మట్టల వరకు



వ్యాపిస్తాయి. దీని నివారణకు నత్రజని ఎరువులను వేయటం తగ్గించి ప్లాంటమేసిన్ 0.2 జి.ఆర్/లి ఒకాపర్ ఆక్సిక్లోరైడ్ 3 జి.ఆర్/లి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అదేవిధంగా పత్తి సిసిఐ లో అమ్ముకోవడం కోసం కిసాన్ కాపాస్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు తెలిపారు మ రియు వ్యవసాయ సంబంధిత సూచనలు సలహాలు కొరకు వ్యవసాయ శాఖ వారి వాట్సాప్ గ్రూపును సబ్స్క్రైబ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి. భవ్య, రైతులు కోలేటి వెంకటయ్య, చల్లగుండ్ల నరసింహారావు, ఆలోతు రాధాకృష్ణ, కొల్లి కృష్ణయ్య, ఏనుమూల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక లో వీధిశునకాల సైర విహారం

-పెరుగుతున్న శునకాలదాడులు పట్టించుకోని అధికారులు..

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 8 ( తెలంగాణ పత్రిక).
వీణవంక మండలంలోని 26 గ్రామాలలో వీధి శునకాల సైర విహారం చేస్తూ, చిన్నారులను వెంబడించి వీధి శునకాలు దాడులు చేయడం జరుగుతుంది. మంగళవారం వీణవంక కురుమవాడ లో వీధి కుక్కలు ఇష్టారాజ్యంగా అమృత యశ్వంత్ ను దాడి చేయడంతో ఒళ్లంతా గాయాలుకాగా,బాలుడు రక్త గాయాలతో విలవిలలాడాడు. అనంతరం వీణవంక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించి, మెరుగైన వైద్యం కోసం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించడం జరిగింది. బాధితుని తండ్రి మాట్లాడుతూ... వీణవంక గ్రామంలో వీధి శునకాలు ఇష్టరాజ్యాంగపెరిగిపోయాయంటూ, అధికారులు పట్టించుకోకపోవడం వల్లే, శునకాలు మనుషులపై దాడులు చేస్తున్నాయని, మండలంలోని పలుసార్లు పలు గ్రామాలలో ప్రజలపై దాడులు చేసిన కనీస స్పందన కరువైందని, ఇప్పటికైనా అధికారులు మేల్కొని , గ్రామ గ్రామాన శునకాల నియంత్రణ చేపట్టి, ప్రజలపై శునకాల దాడులను నివారించాలని అధికారులను కోరుతున్నారు.

# కోటగిరిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

-మండల మహిళా సమైఖ్య ( ఐకెపి) వారి ఆధ్వర్యంలో..

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 8.

కోటగిరి మండలంలోని మండల మహిళ సమైఖ్య భవన ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) వారి ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని కోటగిరి తహసీల్దార్ కంబ్లె గంగాధర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.... రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఏ "గ్రేడ్" రకానికి 2389 రూపాయలు, బి "గ్రేడ్" రకానికి 2369 రూపాయలు కనీస మద్దతు ధర ప్రభుత్వం



చెల్లిస్తుందన్నారు. దళారులను నమ్మి రైతులు బయట వ్యక్తులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం తరపున గత ఏడాది ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రాలలో ఐకెపి అధికారులు అధికంగా కాటాలు చేసి ధ్యానం కొనుగోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు.కోటగిరి కొత్తపల్లి ప్రాథమిక సహకార సంఘాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులకు సమాచారం అందించాలన్నారు. రైతులకు 24 గంటలు అందుబాటులో ఉంటూ వివిధ శాఖల అధికారులతో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం భాస్కర్ మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు సుజాత కార్యదర్శి శ్రీగంగా కోశాధికారి భాగ్యశ్రీ సిసిలు సాయిబాబు సుజాత సాయిబాబా ఐకెపి సిబ్బంది రాజు సిఏలు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుడు, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన జ్ఞాన మార్గం అనుసరించాలి

వాంకిడి,అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో బంతే భరద్వాజ్ ఆధ్వర్యంలో మూడు నెలల "బుద్ధ అండ్ హిస్ దమ్మ" బోధన ముగింపు తో 34వ వర్ష వాస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి (సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), దుర్గం స్వామి మహర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు హాజరై బుద్ధుని చిత్రపటానికి, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దీప ప్రజ్వలన చేశారు. వారు మాట్లాడుతూ...బుద్ధుడు, అంబేద్కర్ చూపిన జ్ఞాన మార్గం అనుసరించాలని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. వాంకిడి మహారాష్ట్ర సరిహద్దు లో ఉండటం తో బౌద్ధ, అంబేద్కర్ భావాలు బలంగా వ్యాపించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శం కావాలని,





ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరు కాలేక పోయినా, వాట్సాప్ లో వీడియో రూపంలో తన సందేశాన్ని పంపించారు. తమ కుటుంబానికి వాంకిడి మండలానికి ఎంతో అవినాభావ సంబంధాలు ఉన్నాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, దుర్గం సందీప్, లక్ష్మణ్ సేవా సదన్ సంక్షేమ చైర్మన్ గాదె అవినాష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఆర్య కటిక సంఘం మరియు వంజారి సంఘం సభ్యులు జమాల్ పూరి సుధాకర్, దీపక్ ముండే పాల్గొని ఘన నివాళులు అర్పించారు. సమాజ అధ్యక్షులు శ్యాం రావు లహుజి, దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, సిద్దార్థ ,రమబాయి మహిళా సంఘం నాయకులతో పాటు అనేక మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారత ప్రధాన న్యాయమూర్తి (సి జే ఐ )పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తునాం

-మండల అధ్యక్షులుయెంపెల్లి వీరాస్వామి.

మంగపేట,అక్టోబర్08(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం కమలాపురం గ్రామం అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ అంబేద్కర్ సంఘం కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి మరియు ప్రధాన కార్యదర్శి గాజర్ల అశోక్ ఆధ్వర్యంలో సోమవారం రోజు సుప్రీం కోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి (సి జే ఐ )బి ఆర్ గవాయ్ కేసు విచారణ చేస్తుండగా రాకేష్ కిషోర్ అనే లాయర్ ముసుగులో ఉన్న 71సంవత్సరాల మతోన్మాద్ది, అజ్ఞాని, మూర్ఖుడు బూటు విసరిన మతోన్మాద చర్యను తెలంగాణ అంబేద్కర్ సంఘం కమలాపురం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియ జేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి



తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి హాజరై మాట్లాడుతూ రాకేష్ కిషోర్ అనే మతోన్మాది భారత సిజెఐ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని భారత న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా, భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా అభివర్నిస్తూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఈ దుచ్చైరకు పాల్పడ్డ మను వాది రాకేష్ కిషోర్ పై న్యాయవ్యవస్థలు, చట్టాలు అతనిని అరెస్ట్ చేసి కఠినంగా చికసించి భారత న్యాయ వ్యవస్థను, భారత రాజ్యాంగాని కాపాడాలని లేని యెడల తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆందోళలు ఉదృతం చేస్తామని కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలోతెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం, సీనియర్ నాయకులు గుళ్లగట్టు విజయరావు, మంగపేట మండల కమిటీ నాయకులు, గాజర్ల రాజు, బూర్గుల సతీష్, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ శివయ్య, కమలాపురం గ్రామ కమిటీ నాయకులు గాజర్ల సృజన్ ప్రసాద్, రామకృష్ణ, గుగ్గిళ్ల వంశీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ..?

-గృహ అనుమతితో వ్యాపార సముదాయాలు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మునిసిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారుల నిర్లక్ష్యం మరోసారి బహిర్గతమైంది. టీచర్స్ కాలనీలో ఒక నిర్మాణదారుడు గృహ నిర్మాణానికి తీసుకున్న అనుమతిని వాణిజ్య సముదాయం నిర్మాణానికి వినియోగించడం ప్రస్తుతం స్థానికుల ఆగ్రహానికి కారణమైంది. మునిసిపల్ నిబంధనల ప్రకారం గృహ నిర్మాణం, వ్యాపార సముదాయానికి అనుమతులు వేర్వేరుగా ఉండాలి. స్థల విస్తీర్ణం, పార్కింగ్, భద్రతా ప్రమాణాలు వంటి అంశాలు స్పష్టంగా నిర్వచించబడ్డాయి. కానీ ఈ ప్రాజెక్టులో ఆ నియమాలు ఏవీ పాటించకుండా "గృహ



అనుమతి"తోనే వ్యాపార సముదాయం నిర్మించడం, మునిసిపల్ అధికారుల దృష్టికి ఎట్లా రాలేదన్నది స్థానికుల ప్రశ్న. ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నప్పటికీ, కొందరు అవినీతి అధికారులు నిర్మాణదారుల చుట్టూ తిరుగుతూ నిబంధనలను పక్కనబెట్టేలా సలహాలు ఇస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ ప్రణాళికా అధికారి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ నేతల ప్రభావంలో పనిచేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగే ప్రతి సందర్భంలో భారీ లావాదేవీలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ తరహా అక్రమాలకు మునిసిపల్ అధికారులు మౌనసమ్మతి తెలపడంతో, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కూడా పక్కదారి పడుతున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన భవనాలకు నోటీసులు ఇవ్వాల్సిన మునిసిపల్ అధికారులు, ఎందుకు మౌనంగా ఉన్నారన్న ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశమైంది. అక్రమ భవనాలపై వెంటనే దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి అక్టోబర్ 08 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలోని ఐటిఐ సమీపంలో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ATC )ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీ సెంటర్లో కొనసాగుతున్న బోధన విధానం, విద్యార్థులకు అందిస్తున్న సాంకేతిక శిక్షణను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ... విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. నేటి కాలంలో సాంకేతిక నైపుణ్యం





కలిగినవారి కే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఏటీసీ లో అమలవుతున్న కోర్సులు, అధునాతన మిషనరీలు, అభివృద్ధి పనులపై వివరాలను సంబంధిత అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ ద్వారా అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్శనలో ఏటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగల ఐక్యతతో రాజకీయ శక్తిని చాటుకుందాం



ఇల్లంతకుంట, అక్టోబర్ 8 తెలంగాణ

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాదిగల అలయ్-బలయ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మాదిగ కులస్తులు ఒక తీర్మానం తీసుకున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడైతే రిజర్వేషన్ కేటాయించబడిందో, ఆ స్థానాల్లో మాదిగ అభ్యర్థులను గెలిపించేందుకు ఏకమవ్వాలని నిర్ణయించారు.అలాగే రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ, "మండలంలోని అన్ని గ్రామాల్లో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించిన ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో మాదిగలకు ప్రాధాన్యతనిస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిగల సత్తా చాటుకోవడమే ఈ కార్యక్రమ ఉద్దేశం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల మాదిగ సభ్యులు పాల్గొన్నారు.ు

# భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలి



వాంకిడి/ అసిఫాబాద్, అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక):-

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడి హేయమైన చర్యగా జిల్లా సెంటర్ కమిటీ కమిటీ సభ్యులు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... రామకృష్ణ గవాయ్ పై దాడి జరగడం అంటే భారత రాజ్యాంగం పై దాడి జరిగినట్లే అన్నారు. మతోన్మాద గుండాలు కావాలనే చీఫ్ జస్టిస్ పై దాడికి పాల్పడినట్లు తెలిపారు. దేశంలో ఎప్పుడు లేని విధంగా బిజెపి ప్రభుత్వ హయాంలో ఇలాంటి దాడులు జరగడం విడ్డూరమన్నారు . బిజెపి రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. తక్షణమే దాడి చేసిన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ వాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ కమిటీ అధ్యక్షులు రిటైర్డ్ ఎస్సై తుకారాం, దుర్గం హెూక్టు, యశ్వంత్ రావ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

- బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు పడకండి రమాదేవి



ముధోల్:08అక్టోబర్(తెలంగాణ పత్రిక)

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ముధోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ సమితి సభ్యులు డాక్టర్ పడకంటి రమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని తరోడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నెరవేర్చనందుకు బాకీ కార్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ అమాయక ప్రజలను మాయ మాటలు చెప్పి అధికారాన్ని కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ 420 హామీలను ఇచ్చి ప్రజలను మభ్య పెడుతుందని మండిపడ్డారు. దీంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ సత్తను చాటాలని పిలుపునిచ్చారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండారి గంగాధర్, అశోక్, ఎస్ కే బాబు, గణపతి జాదవ్, భూమారెడ్డి, గంగారెడ్డి, విట్టల్, సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్జీకే సమస్యల పై కార్పొరేటర్ జగన్ స్పందన

**– కాలనీ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటానని హామీ**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8:**

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) సముదాయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంజయ్య ధర్మారపు, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, కాలనీ నాయకులతో కలిసి బుధవారం స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు చాలాకాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న త్రాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సమస్యలు, పార్కుల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై వివరించారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన పలు సూచనలు, భవిష్యత్ ప్రణాళికలపై సవివరంగా చర్చించారు. కార్పొరేటర్ జగన్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జగన్ ధోరణిని కాలనీ సభ్యులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పరశురాం, ఏడుకొండలు, బాన్సాడ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీజీపీ శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త కుర్మ శివకుమార్




**తుర్కయంజాల్ మున్సిపాలిటీ అక్టోబర్ 08 (తెలంగాణ పత్రిక)**

డీజీపీ (ఇంటెలిజెన్స్)గా విశేష సేవలు అందించిన శివధర్ రెడ్డి ఇప్పుడు రాష్ట్ర పోలీస్ విభాగానికి ప్రధాన అధికారి అవడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు, ఖమ్మం ఇంచార్జ్ కొత్త కుర్మ శివకుమార్ నూతన డీజీపీ శివధర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జంబిగి ( కే) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ లో చేరిక



**తెలంగాణ పత్రికా అక్టోబర్ 08**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలో జంబిగి (కే) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాపు సంగారెడ్డి పార్టీ విధానాలు నచ్చక బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుకారాం, ఒగ్గ రమేష్, రాజు, తిరుమల శ్రీకాంత్, ఎంపీటిసి అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## చిన్నతనంలోనే పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి.

**– ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి.**

**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి**



చేతులను శుభ్రంగా కడుక్కోవడం అనేది చిన్న అలవాటు అయిన ఆరోగ్య పరిరక్షణలో అత్యంత ముఖ్యమైనది పిల్లలకు చిన్న వయసు లోనే పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అమ్మనబోల్ అంగన్వాడి కేంద్రాలు 1.2,3 లలో పోషన్ మహా కార్యక్రమం లో భాగంగా హ్యాండ్ వాష్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషణ మహా ద్వారా గ్రామీణ స్థాయిలో పోషకాహారం పరిశుభ్రత ఆరోగ్యం పై అవగాహన పెంచడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సిద్ధమ్మ, భాగ్యలక్ష్మి, వసంత, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల నిర్వహణ పై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలి

**–జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**






**ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణ పై ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాల పై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాల పై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్‌గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డి పి ఓ దేవ్ రాజ్, ఆర్వోలు, ఏఆర్వోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో 24 గంటల్లో 20 ఆపరేషన్లు విజయవంతం

**– వైద్యులు, సిబ్బందిని అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, అక్టోబర్, 08, తెలంగాణ పత్రిక.**

వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు 24 గంటల వ్యవధిలో వరుసగా 20 శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వైద్య బృందాన్ని, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు ఆధునిక పరికరాలు,సిబ్బంది, వసతులతో బలోపేతం అవుతున్నాయని తెలిపారు. వేములవాడ ఆసుపత్రి వైద్యులు చూపిన నిబద్ధత ప్రశంసనీయం అని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి సమయానికి చికిత్స పొందేలా వైద్యులు మరింత కృషి చేయాలని విప్ సూచించారు. ఆధునిక వైద్య సేవలతో పాటు శుభ్రత, రోగి సేవ ధోరణిలో కూడా ఈ ఆసుపత్రి ఆదర్శంగా నిలవలన్నారు. వైద్య విభాగం పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తికావడం పట్ల వైద్యులను సహాయక సిబ్బంది అందరికీ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్న ఆలయ దర్శనాలు నిలిపితే ఆందోళనలు తప్పవు

**– వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్.**



**వేములవాడ, అక్టోబర్, 08, తెలంగాణ పత్రిక.**

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో దర్శనాలు నిలిపివేయాలనే చర్యలు తీసుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ హెచ్చరించారు. వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడు తూ. దేశవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసినా ఎక్కడా దర్శనాలు నిలిపిన దాఖలాలు లేవని, వేములవాడలో కూడా అదే పద్ధతి కొనసాగించాలని డిమాండ్ చేశారు. దర్శనాలు నిలిపితే బీజేపీ పక్షాన తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏ హిందూ ఆలయాల్లోనూ దర్గాలు ఉండవని, వేముల వాడలో దర్గా ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. హిందూ ఆలయాల్లో సమాధులు ఉంటే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ. భీమన్న గుడిలో ఏర్పాట్లు పూర్తికాకముందే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తామని వినిపిస్తోందని, అలాంటి నిర్ణయం తీసుకుంటే బీజేపీ పక్షాన భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్నింటి హనుమాన్లు గుడిసె మనోజ్ వివేక్ రెడ్డ కట్కం శ్రీనివాస్. రేగుల రాజకుమార్ మామిండ్ల లక్ష్మీరాజం సగ్గు రాహుల్ బిల్ల కృష్ణ నామాల శేఖర్ నేరెళ్ల సాయి కీసర యశ్వంత్ పాల్గొన్నారు.

## యువత దారి తప్పిపోతున్నారా- సమాజం ముందున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు

**– తెలంగాణ పత్రిక పెబ్బేరు పట్టణ రిపోర్టర్ ఎం.గోపాలకృష్ణ**



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 08 పెబ్బేరు మండల కేంద్రం:**

ప్రస్తుత సమాజంలో యువత దారి తప్పిపోతున్నారని పెద్దలు, విద్యావేత్తలు, సామాజిక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో యువతలో ఆలోచన, ప్రవర్తన, జీవనశైలిలో విపరీతమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. "చెడిపోవడానికి ప్రధాన కారణాలు" సోషల్ మీడియా ప్రభావం: యువత ఎక్కువ సమయం మొబైల్, సోషల్ మీడియా యాప్‌లలో గడుపుతున్నారు. అవి మంచి సమాచారం కంటే వినోదం, ప్రలోభాల దారిలోకి లాగుతున్నాయి. తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం: ఉద్యోగాల వత్తిడి, బిజీ జీవితాల కారణంగా తల్లిదండ్రులు పిల్లలపై సరైన దృష్టి పెట్టలేకపోతున్నారు. స్నేహితుల ఒత్తిడి: చెడు స్నేహితుల ప్రభావంతో మద్యపానం, డ్రగ్స్, అనైతిక ప్రవర్తన వైపు యువత మళ్ళుతున్నారు. విలువల లోపం: పాఠశాలల్లో, ఇంట్లో నైతిక విలువల బోధన తగ్గిపోవడం వల్ల యువతలో ధార్మికత, బాధ్యత తగ్గింది. ఉద్యోగ అవకాశాల కొరత: నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు యువతను మానసికంగా దెబ్బతీస్తూ దారితప్పే పరిస్థితులకు దారి తీస్తున్నాయి.

"యువత చెడిపోకుండా ఉండటానికి మార్గాలు"

తల్లిదండ్రులు – పిల్లల మధ్య సంభాషణ పెంచాలి: పిల్లలతో రోజువారీ విషయాలు మాట్లాడటం, వారి భావాలను అర్థం చేసుకోవడం ద్వారా చెడు దారిలో వెళ్లకుండా అడ్డుకోవచ్చు. నైతిక విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి: స్కూల్, కాలేజీల్లో విలువల విద్యను తప్పనిసరి చేయాలి. సమాజం బాధ్యత వహించాలి: యువతపై చెడు ప్రభావం చూపే సోషల్ కంటెంట్, వ్యసన పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. మార్గదర్శకులు కావాలి: గురువులు, మెంటర్లు యువతను స్ఫూర్తిదాయక దిశలో నడిపించాలి. ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకోవాలి: క్రమం తప్పని వ్యాయామం, పుస్తక పఠనం, సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువత సానుకూల దిశలో సాగవచ్చు. యువతే దేశ భవిష్యత్తు. వారిని తప్పు దారిలోకి వెళ్లకుండా కాపాడటం ప్రతి కుటుంబం, విద్యాసంస్థ, ప్రభుత్వానికి బాధ్యత. సాంకేతికతను వినియోగించడమే గాని, దాని బానిసలుగా మారకుండా ఉండటం యువత చేతుల్లోనే ఉంది. యువత మారితే సమాజం మారుతుంది–సమాజం మారితే దేశం అభివృద్ధి చెందుతుంది.

## ఫ్లెక్సీలు కళకళ కోడ్ వెలవెల

**– కోడ్ అమల్లోకి వచ్చి పదకొండు రోజులైనా తొలగించని సిబ్బంది**

**– యథావిధిగా రాజకీయ నేతల ఫ్లెక్సీలు**





**నార్సింగి అక్టోబర్ 08 తెలంగాణ పత్రిక**

స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్న రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ ను జారీ చేసి ఎన్నికల కోడ్ ను అమలు పరచాలని హుకుం జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు కూడా ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర మంతటా ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నా నార్సింగి గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టి లో మాత్రం కోడ్ ఇంకా అమలు కానట్టు కనబడుతోంది.కోడ్ అమలు లోకి వచ్చి పదకొండు రోజులు గడుస్తున్నా నిబం ధనల ప్రకారం 24 గంలో తొలగించాల్సిన రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు మాత్రం పట్టణ కేంద్రంలో దర్జాగా దర్శనమిస్తున్నాయి. ఓటర్లకు ప్రభావితం చేయకుండా ఉండేందుకు ఏ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు ఉండకూడదన్నది కోడ్ ఉద్దేశ్యం కాగా కోడ్ అమలులోకి వచ్చి ఇంత కాలం గడిచినా "నాకు అడిగే వారు ఎవరు" అన్న చందంగా వ్యవహరిస్తున్న ఈఓ తీరు పట్ల పలువురు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కోడ్ అమలులో భాగంగా రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని విధుల పట్ల నిర్లక్ష్యం పాటిస్తున్న ఈఓ పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దళారులను నమ్మి రైతులు మోస పోవద్దు - తహశీల్దార్ ప్రభుదాస్

నార్సింగి అక్టోబర్ 08 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా ఐకేపీ ఆధ్వర్యంలో ఆరు వడ్ల కొనుగోలు కేంద్రాలను బుధవారం అధికారులు ప్రారంభించారు. ఐకేపీ ఆధ్వర్యంలో నార్సింగి, నర్సంపల్లి, పెద్ద తండా, జప్తి శివునూర్, శంకాపూర్, శేరిపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇన్చార్జి తహశీల్దార్ ప్రభుదాస్, ఎంపీడీఓ ఆనంద్, ఏపీఎం శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభు దాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించడం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. దళారులను నమ్మి



రైతులు మోస పోవద్దని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్ ను ఏర్పాటు చేస్తున్నామని, వడ్లను ప్యాడి క్లీనర్ లో పొల్లు తీసిన అనంతరం మాత్రమే కాంటా చేస్తామని స్పష్టం చేశారు. వడ్లను 40 కిలోల 600 గ్రాములు మాత్రమే తూకం వేయాలని అంతకు మించి తూకం వేస్తే తమ దృష్టికి తేవాలని పేర్కొన్నారు. ప్రతీ కొనుగోలు కేంద్రం వద్ద వడ్ల విక్రయానికి వచ్చే రైతులకు అన్ని వసతులు సమకూర్చుతామని అన్నారు. సన్న రకం వరి కి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని అందరు రైతులు సన్న రకం వరి పండించి బోనస్ ను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్, ఆర్.ఐ శ్రీధర్, వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, జీపీఓ నాగరాజు, సీసీ శోభ వీ.ఓ లు లక్ష్మీ నరసమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

కొడకండ్ల అక్టోబర్ 8 ( తెలంగాణ పత్రిక):

రాష్ట్ర మాజీమంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు జనగాం జిల్లా కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు సింధె రామోజీ అధ్యక్షతన మండలంలోని పలుగ్రామాల్లో బుధవారం స్థానిక సంస్థల సన్నాహక సమావేశాలు నిర్వహించారు పాకాల, కడగుట్ట తండ, రంగాపురం, రేగుల, రేగుల తండ, ఏడునుతుల, నర్సింగాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లాస్టర్ గ్రామాల్లో రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింధె రామోజీ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం అందరు కలిసి సమన్వయంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తిరుగుతూ బాకీకార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను చూపించి ఈ హామీలు ఏమయ్యాయని నిలదీయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి లు పేరం రాము, మేటి సోమరాములు, ఎండీ ఆసిఫ్, ఎం వీరస్వామి, చెంచు రాజిరెడ్డి, ప్రేమ్ కుమార్ కుందూరు



అమరేందర్ రెడ్డి, దేశగాని సతీష్, భూక్యా మంగ్యా, పాలేపు సతీష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బిక్షపతి, సర్పం న్, మచ్చా, మాజీ సర్పంచ్ లు సైధులు, విజయ్, గ్రామ పార్టీ ముఖ్యనాయకులు లింగయ్య, వెంకన్న, శ్రీనివాస్, పి రాజు, వెంకటయ్య, యాకేష్ వెంకన్న, శ్రీను, బాబర్, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 8 తెలంగాణ పత్రం

ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన గోనె ఉమారాణి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం



స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉమారాణి వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి మంజూరు చేసింది. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఎల్ఓసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు కుమార్ గౌడ్, సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మంద బాల్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ లోకి చేరిన దాదాసాహెబ్ కాలనీ వాసులు

- ఎమ్మెల్యే సమక్షంలో చేరిన మూడు రోజులకే సొంతగూటికి..

దేవరుప్పుల, అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక):

మండలంలోని దాదాసాహెబ్ కాలనీ ( కాశవాడ) కు చెందిన 30 కుటుంబాలు బుధవారం కాంగ్రెసును వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు తీగల దయాకర్ వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాలనీవాసులంతా గతంలో బిఆర్ఎస్ పార్టీలోనే ఉండగా ఇటీవల పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే వీరంతా బుధవారం మళ్లీ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సుభాన్ మాట్లాడుతూ మాజీ మంత్రి దయాకర్ రావు మా కాలనీ వాసులను ఆదుకొని గూడు కల్పించాడని తెలిపారు. మారు మూల ప్రాంతములో ఉన్న మా కుటుంబాల్లో వెలుగులు నింపాడని వెల్లడించారు. మాజీ మంత్రి దయాకర్ రావు ను, పార్టీని ఎప్పటికీ వీడమని స్పష్టం చేశారు. మా కాలనీలో గోదాం మంజూరు అయిందని మాయ మాటలు చెప్పి ఎమ్మెల్యేను కాంగ్రెస్ వాళ్లు తీసుకువచ్చి మాది అధికార పార్టీ అని ప్రలోబాలకు గురిచేసి



కండువా కప్పినారని కాలనీవాసులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినప్పటికీ మా 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదని వారు అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు ఏల సుందర్, చిల్పూరం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీడీ కార్మికుల సమస్యల పై ప్రశ్నించాలని టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి మల్లేష్ పిలుపు

తెలంగాణ దినపత్రిక: అక్టోబర్ 8.

బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో బి. మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన పార్టీలు అయినటు వంటి బీజేపీ, బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకుల అభ్యర్థులను ఈపీఎఫ్, బీడీ కార్మికుల జీవన భృతి మరియు ఇతర సమస్యల గురించి ప్రశ్నించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈపీఎఫ్‌కు రాజీ నామాలు చేసిన కార్మికులకు ఇచ్చేటటువంటి పెన్షన్ను కేంద్ర ప్రభుత్వం నియమి ంచినటువంటి కమిటీ (సి బి టి) సెంట్రల్ బ్యూరో ట్రస్టీజ్ సిఫారసు ప్రకారం తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో బీడీ కార్మికుల కు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి



ఇచ్చిన హామీ ప్రకారం బీడీలు చేసే కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజులలో బీడీ కార్మికు లందరికీ 2016 రూపాయలు ప్రస్తుతం పొందుతున్న వారికి మరియు రానటువంటి వారందరికీ 4000 రూపాయల కాడికి ఇస్తానని హామీ ఇచ్చారని రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ఇవ్వకుండా బీడీ కార్మికులకు మోసం



చేస్తున్నారని కావున ఈ విషయాల పై ప్రశ్నించాలని, కేంద్రంలో, రాష్ట్రంలో పై పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు (ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు) రెండు మూడు పెన్షన్లను పొందు తున్నారని కానీ ప్రజలకు, కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి వీరికి సాధ్య పడటం లేదా అని ప్రశ్నించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ కార్మికులకు తెలియజేశారు.

## మాల మహానాడు ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మాల మహానాడు ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ పర్యటనలో భాగంగా మాల మహానాడు సీనియర్ నాయకులు మేక తోటి కాంతయ్య డాక్టర్ కాంతారావు ని జోసఫ్ ని కలిసి మాలలు అందరూ వర్గీకరణ వలన నష్టపోయారు దీని విషయమై సత్తుపల్లి నియోజకవర్గంలో మాలలను చైతన్య పరిచి నియోజకవర్గంలో కమిటీలు వేసి పెనుబల్లిలో సభను పెట్టు కోవడం కోసం కాంతయ్య తో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాక ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకవ్ ప్రతాప్ జిల్లా అధ్యక్షుడు చిరంజీవి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మోదుగు వేణు(కరాటే వేణు) పేరం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 108కు ఫోన్ వచ్చిన వెంటనే స్పందించాలి

వాంకిడి, అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 108, 102 అంబులెన్స్ లను జిల్లా అధికారి మెరుగు నరేష్ యాదవ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లలో మెడికల్ పరికరాలు, ఔషధాల స్థితిని పరిశీలించారు. గత మూడు నెలల రికార్డులను పరిశీలించి, అవసరమైన సూచనలు



చేశారు. కాలమైన మందులను మాత్రలను నెల ముందే తొలగించాలన్నారు. 108 కు ఫోన్ వచ్చిన వెంటనే స్పందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో ఈఎంటీ ప్రవీణ్, పైలెట్ భీమ్రావు, పైరేట్స్ సీతారాం, తాజ్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బైపోల్ లో బీఆర్ఎస్ కు బిగ్ షాక్..

- బీఆర్ఎస్ అభ్యర్థికు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో భారీ నష్టం



సికింద్రాబాద్/కంటోన్మెంట్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 08:

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలేలా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరు దాదాపు ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతోంది. నవీన్ యాదవ్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడికి స్వయానా అల్లుడు. దీంతో నవీన్ యాదవకు తలసాని మద్దతు ఇవ్వబోతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థికు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తో భారీ నష్టం తప్పదు దీంతో బిఆర్ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా బద్ది పోచమ్మతల్లి బోనాలు.

నర్సంపేట అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో గల జోగిని మామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ బోనాల పండుగ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది.



జోగిని మామిడి శ్రీనివాస్ గ్రామంలో ఏర్పాటు నిర్మించిన బద్ది పోచమ్మతల్లి దేవాలయం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా బోనాల పండుగ జాతర జరుగుతున్నది. ఈనే పద్యంలో జోగిని మామిడి శ్రీనివాస్ తో పాటు ఇతర మండలాల నుండి వచ్చిన పలువురు జోగినీలు బద్ది పోచమ్మతల్లి బోనాలను వారి వారి తలల పై మోపుతూ గ్రామంలోని పలు గ్రామ దేవతల వద్దకు పలు విధాల విన్యాసాలు చేస్తూ డప్పుచప్పులతో ఊరేగింపు చేశారు. జోగిని శ్రీనివాస్ చేసిన ప్రత్యేక విన్యాసాలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. బద్దిపోషమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జోగిని శ్రీనివాస్ గ్రామ ప్రజలకు భవిష్యవాణిని వివరించారు. కాగా గ్రామస్తులు బోనాల సమర్పించి ధూప దీప నైవేద్యాలతో మొక్కులు చెల్లించుకున్నారు.

## సర్వేను పరిశీలించిన ఆర్డీఓ వేణుమాధవ్ రావు



నూతనకల్,అక్టోబర్ 8,(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో రాజస్వ మండలాధికారి సూర్యాపేట వేణు మాధవరావు ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహణను నూతనకల్ రెవిన్యూ గ్రామంలో ఆకస్మిక తనిఖీ చేసినారు. రైతులతో సర్వే నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు మరియు సిబ్బంది తో మాట్లాడి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సర్వే టీములకు సూచన చేస్తూ సర్వే నెంబరు లోని పూర్తి విస్తీర్ణమును తప్పకుండా సర్వే నిర్వహించి రైతుల వారీగా విస్తీర్ణమును నమోదు చేయాలని GPOలకు ఆదేశించినారు.మరియు తహసీల్దార్ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో కార్యాలయంలోని రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను మరియు సాదాబైనామాల రెగ్యులరైజేషన్ గురించి సిబ్బంది మరియు జిపిఓలతో సమావేశము నిర్వహించి వెంటనే ఫైల్స్ అన్నింటిని సిద్ధము చేసి నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశిం చినారు.

## అతివేగంగా దూసుకు వచ్చి ఢీకొన్న అశోక్ లేలాండ్



కొల్చారం: తెలంగాణ పత్రిక

ముందు వెళ్తున్న వాహనాన్న ఆటోను వెనుక నుండి వస్తున్న అశోక్ లేలాండ్ వ్యాన్ వేగంగా వచ్చే ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలైన సంఘటన బుధవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులోని హనుమాన్ బండల్ మూలమలుపు వద్ద జరిగింది. మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సెంట్రింగ్ మేస్త్రీలు ఫకీర్ రాజు, నింగోల లచ్చయ్య, టేక్మాల్ రాజు, చింతల బాలయ్య లు మండలంలోని రాంపూర్ గ్రామంలో సెంట్రింగ్ పనులు పూర్తిచేసుకుని తిరిగి స్వగ్రామానికి ఆటోలో వస్తుండగా హనుమాన్ బండల్ మూలమలుపు వద్ద వెనుక నుండి వస్తున్న అశోక్ లేలాండ్ వ్యాన్ ఢీకొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సాయంతో చికిత్స నిమిత్తం వీరిని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సత్యమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు





ముధోల్: 08 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో సత్యమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపనను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆడపడుచులు మంగళ హారతులతో ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ఆలయానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అనంతరం చింతకుంట గ్రామంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పురాతన హనుమాన్ మందిరానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జికి ప్రత్యేక నిధులతో పనులను పూర్తి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. హనుమాన్ ఆలయంలో పూజలను చేసి మొక్కులను తీర్చుకున్నారు. దీంతో ఎమ్మెల్యేను చింతకుంట గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,మాజీ జెడ్పిటిసి లక్ష్మి నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, మాజీ సర్పంచ్‌లు అనిల్, దత్తు, నాయకులు తాటివార్‌రమేష్, జీవన్, ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

- ఇంటింటికి తిరిగి అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి

యాచారం అక్టోబర్ 08 ( తెలంగాణ పత్రిక)





ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలతో మమేకమయ్యారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉన్న బాకీని విడమర్చి మహిళలకు, రైతులకు,యువతకు ఎంత బాకీ పడిందో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలన పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు,ముఖ్యంగా మహిళలు మండిపడ్డారు. రెండేళ్లయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందన్నారు. అర్హులందరికీ24 నెలలుగా హామీల తాలుకు బాకీ కార్డులను ఈ సందర్భంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. అర్హులకు బాకీ పడ్డ ప్రభుత్వం వెంటనే బాకీ చెల్లించాలని లేకపోతే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడే నిలదీసామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ దగాకోరు పాలనతో ఇప్పటికే రాష్ట్రం అధోగతి పాలైందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్,పాచ్చ భాష,మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ,మాజీ సర్పంచులు డాక్టర్. రాజు నాయక్, ఎండి హబీబుద్దీన్, నాయిని నర్సిరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేస్తాం

- 100 మందితో బీఆర్ఎస్ పార్టీలో చేరిన సుభాష్ నాయక్
- కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 08 :-





ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని బజార్ హత్నూర్ మండలంలోని కాండ్లి గ్రామానికి చెందిన జాదవ్ సుభాష్ నాయక్ అలాగే జాదవ్ వైష్ణవి బుధవారం రోజునా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న సమక్షంలో దాదాపు 100 మందితో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో సిడాం వికాస్, జాదవ్ రాజు, రాథోడ్ ఇందల్ సింగ్, రాథోడ్ శ్రీరామ్, అర్వింద్, జాదవ్ ప్రేమ్సింగ్ గార్లతో గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అలాగే బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామస్తులు ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాదవ్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ ప్రతీ గ్రామం అభివృద్ధి చెందాలంటే కేవలం అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరమని అన్నారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రతీ సీటు గెలవబోతున్నామని అన్నారు. ఏ పల్లెకు వెళ్లిన సారె కావాలి, మళ్ళీ కారే రావాలి అంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బాకీ కార్డ్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

- ఎన్నికలకు ముందు 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి
- 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని 700 రోజులు గడిచిన అమలు కానీ హామీలు

నర్సంపేట అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక





చెన్నారావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బాకీ కార్డ్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజులలోనే 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని చెప్పి 700 రోజులు గడిచినా కూడా ఇప్పటికీ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను, వృద్ధులను ఇలా అన్ని వర్గాల ప్రజలను హామీలు ఇచ్చి మోసం చేసింది. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మోసం చేసింది రైతులకు రైతు భరోసాను ఎగగొట్టింది, యాసంగి వడ్లకు బోనస్ ఇవ్వలేదు, పంటలకు సరిపడా యూరియాను అందివ్వలేదు రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం..యూరియా అందక పంటల దిగుబడి తగ్గింది చేతికివచ్చిన కొద్దిపాటి పంటలకు గిట్టుబాటు ధర లేదు ఇప్పటివరకు మాక్కలు ,పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు..ఎన్నికలకు ముందు మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం అమలు చేస్తామని కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసింది..వృద్ధులకు నెలకు నాలుగు వేల పెన్షన్ ఇంట్లో అవ్వ తాతలకు ఇద్దరికి ఇస్తామని మోసం చేసింది..నిరుద్యోగులకు, యువతి యువకులకు సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు,స్కూటీలు ఇస్తామని మోసం చేసింది. 22 నెలలుగా తప్పించుకు తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో హామీల అమలుపైన నిలదీయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు. బాకీ కార్డు లో ఉన్న ప్రతి హామీని నెరవేర్చిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ఓటు అడగాలి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రేపు పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ లాంటివారు ఎన్నికలలో నిండా మునుగుడు ఖాయం ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న ,మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ . పిఎసిఎస్ చైర్మన్లు,చింతకింది వంశీ , మురహరి రవి.మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్ ,మాజీ ఎంపీపీ,మండల అధికార ప్రతినిది కంది కృష్ణ చైతన్య. మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి. అమ్మ రాజేష్. కొండవీటి ప్రదీప్ కుమార్ ,మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్. డైరెక్టర్లు. ఉపాధ్యక్షులు, మండల కార్యదర్శులు, కార్యదర్శిలు, కోశాధికారి,మండల యూత్ ప్రెసిడెంట్, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతి నిధులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు మెంబర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రామ్ విలాస్ పాశ్వాన్ వర్ధంతి వేడుకలు - బిహెచ్ఎల్ టౌన్షిప్‌లో ఘన నివాళులు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్ లేబర్ సెల్ ఆధ్వర్యంలో జి. సురేందర్ నేతృత్వంలో రామచంద్రాపురం బిహెచ్ఎల్ టౌన్షిప్‌లో మాజీ కేంద్ర మంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు సురేందర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే, కాంట్రాక్టు కార్మికులు కూడా పూలతో ఘన నివాళి ఇచ్చారు. సురేందర్ మాట్లాడుతూ, రామ్ విలాస్ పాశ్వాన్ కేవలం పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి కోసం, కూలీలు, కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి మెరుగుపరిచే పనులలో విశేష సేవలు అందించారని కొనియాడారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ఆదేశాల మేరకు అన్ని రాష్ట్రాలలో వర్ధంతి వేడుకలు జరుపుతున్నట్టు తెలిపారు. చిరాగ్ పాశ్వాన్ తండ్రికి తగిన వారసుడుగా కేంద్రంలో మంత్రి పదవి చేపట్టినప్పటికీ, బీహార్ అభివృద్ధి కోసం “బీహార్ ఫస్ట్” విధానంతో పనిచేస్తున్నారని, బీహార్ లో అధిక మెజారిటీతో ఎన్నికల్లో విజయం సాధిస్తారని సురేందర్ తెలిపారు. కార్యక్రమంలో జనశక్తి మజ్దూర్ సభ సభ్యులు మరియు అనేక కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో సమయపాలన కీలకం: చంద్రశేఖర్, అదనపు కలెక్టర్

- ఎన్నికల కమిషన్ ఆదేశాలు విధిగా పాటించాలి
- స్టేజి వన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల ప్రక్రియ పై శిక్షణ.

సంగారెడ్డి అక్టోబర్ 08(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

2 వ స్థానిక ఎన్నికలు 2025 -ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది సమయపాలన పాటించడం కీలకమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) చంద్ర శేఖర్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల ప్రక్రియ పై మాస్టర్ ట్రైనర్ కృష్ణ ద్వారా కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు దశల్లో నిర్వహించబడనున్నాయి. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాల






న్నారు. నామినేషన్ల ప్రక్రియలో సమయపాలన కీలక మైన అంశం అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై పూర్తిస్థాయి అవగా హన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించడం, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు,పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియకు తగిన ఏర్పాట్లు పరిశీలన, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం, సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలకు సంబం ధించి పోలింగ్ రోజున జరిగే కౌంటింగ్ ప్రక్రియకు సరైన ఏర్పాటు చేయడం తదితర ఏర్పాట్ల ను ఎన్నికల విధిగా పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది తమ విధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత వారి పై ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్ల ద్వారా నామినేషన్ల దాఖలు పరిశీలన ఉపసంహరణ బ్యాలెట్ పేపర్ తయారీ తదితర అంశాలతో రిటర్నింగ్ అధికారులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచా యతీ అధికారి సాయి బాబా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, శిక్షణ నోడల్ అధికారి రామాచారి, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పేరుకు పెద్ద ఆస్పత్రి రోగులకు అందని ద్రాక్షలా వైద్యం

- పేద ప్రజల వైద్యం కోసం ప్రభుత్వం ఆస్పత్రి పై కోట్ల ఖర్చు
- ఆస్పత్రి సూపర్డెంట్ పని తీరు మాత్రం గాలిలో దీపం
- రోగులకు అందని టెస్టులు
- ల్యాబ్ సిబ్బందిని నిలదీసిన రోగులు
- మూడు నెలల నుండి లేవని చెప్పిన సిబ్బంది
- సిబ్బందిపై విరుచుక్కపడ్డ సూపర్డెంట్
- ఈ మాట ఎవరితో చెప్పద్దని హుకుం జరీ
- హాస్పటల్ సూపర్డెంట్ ను వివరణ కోరగా
- ఉంటే చేస్తాము లేకపోతే లేదు అంతే అని నిర్లక్ష్యపు సమాధానం

నర్సంపేట అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

ప్రభుత్వ ఆసుపత్రులు పేదల ఆరోగ్య సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తాయి ఉచిత లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు మందులు రోగనిద్ధారణ పరీక్షలు అందుతాయని ఆర్థికంగా వెనుకబడిన వారు వస్తుం






టారు. నర్సంపేట పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి 400 పడకల ఆసుపత్రిని నిర్మించారు, రోగులకు సరిపడా వైద్య పరికరాలను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది, కానీ హాస్పిటల్ సూపర్డెంట్ నిర్లక్ష్యం వలన పేద ప్రజలకు సరైన వైద్యం అందట్లేదని రోగులు ఆరోపిస్తున్నారు, ఎప్పుడు అడిగినా కూడా ఇదే సమాధానం చెబుతున్నారని రోగులు ల్యాబ్ సిబ్బందిని నిలదీశారు,మూడు నెలల నుండి యూరిన్ టెస్ట్ థైరాయిడ్ టెస్ట్ పరికరాలు పనిచేయడం లేదని ల్యాబ్ సిబ్బంది రోగులకు సమాధానం ఇచ్చారు, ఇలా ఎందుకు చెప్పారని సిబ్బందిపై విరుచుకుపడ్డ సూపర్డెంట్, టెస్టులకు సంబంధించింది ఏదైనా కూడా రోగులు అడిగినప్పుడు ఉన్నాయని చెప్పాల తప్ప లేవని చెప్పద్దని ఇబ్బందిపై హుకుం జరిచేశారు. ఈ సమస్య తెలంగాణ పత్రిక కంట పడింది హాస్పటల్ సూపర్డెంట్ ను వివరణ కోరగా ఉంటే చేస్తాం లేకపోతే లేదు అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పుతూ దాటవేశారు.

## ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మను దర్శించుకున్న రవీందర్ యాదవ్

- రానున్న అన్నీ ఎన్నికల్లో భారాస విజయం సాధించాలని అమ్మవారికి మొక్కులు..
- బీసీలను వంచిస్తున్న కాంగ్రెస్ సర్కార్..
- కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి జరిగింది..
- విశ్వనగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ దే..
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం..
- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ స్పష్టం..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 08, (తెలంగాణ పత్రిక)

విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మ అమ్మవారిని భారాస రాష్ట్ర నాయకులు, శేరిలింగం పల్లి యువ నేత రవీందర్ యాదవ్ దర్శించుకు న్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్‌కు అమ్మవారి ప్రసాదాలను



అందజేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనుక దుర్గమ్మను మొక్కున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచు కుంటాము అని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రాన్ని దోచుకోవడంలో ఉన్న ఆసక్తి అభివృద్ధి చేయడంలో లేదన్నారు. సీఎంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్నింట్లో అగ్రపథంలో నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమే కాకుండా అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా నాడు కేటీఆర్ హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టారన్నారు. దాన్ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాపాడటంలో విఫలం అయ్యిందన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా రూపు రేఖలు మార్చిన కేటీఆర్ ను కుట్ర పూరితంగా ఇబ్బందులు పెట్టేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను వంచించేలా కాంగ్రెస్ సర్కార్ తీరు ఉందన్నారు. బీసీలు కాంగ్రెస్ పార్టీని తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయి అని వెల్లడించారు.

## కొల్చారం ప్రజల్లో నూతన ఆశలు ఈసారి రాజకీయ ప్రాతినిధ్యం దక్కుతుందా

కొల్చారం : తెలంగాణ పత్రిక

మండల కేంద్రమైన కొల్చారం గ్రామంరాజకీయ చైతన్యంలో ముందంజలో ఉన్నప్పటికీ, మండల వ్యవస్థ ఏర్పాటు అయిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రధాన పార్టీల నుంచి జెడ్పీటీసీ లేదా ఎంపీపీ పదవుల కోసం పోటీ చేయడానికి గ్రామానికి చెందిన వ్యక్తులకు అభ్యర్థిత్వం దక్కకపోవడం స్థానిక ప్రజల్లో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. మండల వ్యవస్థ ఏర్పాటైన నాటి నుండి పలు ఎన్నికలు జరిగినప్పటికీ, కొల్చారం వాసులకు పోటీ చేసే అవకాశం రాకపోవడం నిరాశను కలిగించింది. తాజాగా ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, కొల్చారం జెడ్పీటీసీ స్థానం ఓసీ జనరల్ కేటగిరిగా ఖరారవ్వడంతో, గ్రామ ప్రజల్లో ఈ ఎన్నికల్లో అయినా గ్రామానికి చెందిన వ్యక్తికి పోటీ చేసే అవకాశం రావాలన్నా ఆశ కనిపిస్తోంది.మండల కేంద్రంగా ఉన్న గ్రామానికి ఇప్పటి వరకు ప్రాతినిధ్యం రాకపోవడం విచారకరం. ఈసారి అయినా ఆ పరిస్థితి మారుతుందా ?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశమైంది. పార్టీల వ్యూహాత్మక నిర్ణయాలు, రాజకీయ సమీకరణాలు, అభ్యర్థుల



సామాజిక ప్రభావం, అభివృద్ధి దృష్టి వంటి అంశాలు ఈ ఎన్నికల్లో కీలకంగా నిలుస్తాయని భావిస్తున్నారు. స్థానిక యువతలో రాజకీయ చైతన్యం పెరిగి, తమ గ్రామం ప్రాతినిధ్యం కోసం సన్నాహాలు ప్రారంభించినట్టు సమాచారం. గ్రామ పెద్దలు,ఆయా పార్టీల కార్యకర్తలు కూడా ఒకే స్వరంతో "కొల్చారం వాసికే ఈసారి అవకాశం ఇవ్వాలి" అంటూ ఆయా ప్రధాన పార్టీల నేతల దృష్టిని ఆకర్షించే ప్రయత్నంలో ఉన్నారు.

## రెండు దగ్గు సిరప్‌ల విక్రయాల పై తెలంగాణ ప్రభుత్వ నిషేధం




సికింద్రాబాద్/కంటోన్మెంట్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 08:

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెండు దగ్గు మందులైన రీలైఫ్, రెస్పిఫ్రెష్-టీఆర్ విక్రయాలను తక్షణమే నిషేధించింది.ఈ మందుల్లో కల్తీ పదార్థాలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో తేలడంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆరోగ్య శాఖ అధికారులు అన్ని ఫార్మసీలకు ఈ మందులను వెంటనే స్టాక్ నుండి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ఈ మందులను వినియోగించ వద్దని ప్రజలకు సూచించారు..

## గర్భిణీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

- ఐసీడిఎస్ సూపర్ వైజర్ కవితారాణి.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 8

గర్భిణీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ కవితా రాణి సూచించారు.జాతీయ పోషణ మాసం సందర్భం గా జగిత్యాల పట్టణంలోని విజయపురి రెండవ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ కవిత రాణి మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసు కోవాలన్నారు. ప్రతి రోజు భోజనంలో ఒక పూట చిరు ధాన్యాలుతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.ఆహారంలో ఉప్పు,నూనె చక్కెర వినియోగం తగ్గించాలని కవిత రాణి సూచించారు.ఏఎన్ఏం మాదేశి శిరీషా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులబారిన పడకుండా నివారించవచ్చున్నారు. రక్త హీనత వల్ల జరిగే నష్టాల గురించి శిరీష వివరిస్తూ పౌష్టికాహారం తినాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అరుణ, ఆశ కార్యకర్త మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మేడారం ప్రాంగణ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరు నాగారం (ములుగు) అక్టోబర్8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

బుదవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భం గా ఆర్ అండ్ బి ఈ ఎన్ సి ప్రహరీ గోడ మార్కింగ్ ను కలెక్టర్‌కు చూపించి పని పురోగతి ప్రణాళిక గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం ప్రాంగణ అభివృద్ధి పనులలో భాగస్వాములైన అధికారు లతో కలసి ప్రారంభించ బడిన అభివృద్ధి పనులను



నిశితంగా పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం మరియు భక్తుల రద్దీకి సంబం ధించి చెయవలసిన పనుల పై పలు సూచనలను అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, ఆర్కిటెక్ట్, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసములో సామూహిక సీమంతాలు

నూతనకల్,అక్టోబర్ 8,(తెలంగాణ పత్రిక)



నూతనకల్ మండల కేంద్రంలో పోషణ మాసం ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా ఈ రోజు ఆక్టివిటీ మంచినీళ్లు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతల పై అవగాహన మరియు బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం గురించి అవగాహన, సామూహిక సీమంతం చేయడం జరిగినది. పాల్గొన్నవారు DWO నరసింహారావు, సీడీపీఓ శ్రీవాని, ఏసీడీపీఓ సాయిగీత మెడికల్ ఆఫీసర్ సూపర్వైసర్స్, మంజులత, పద్మ, పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, అందరు అంగన్వాడీ టీచర్స్ లోకల్ ఆయాలు, మరియు తల్లులు హాజరు కావడం జరిగినది.

## ప్రాదేశిక ఎన్నికల పై సమీక్ష సమావేశం





నర్సంపేట అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రాదేశిక రెండో విడత ఎన్నికలపై మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన రిటర్నింగ్ అధికారులకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు జోనల్ అధికార్లకు పంచాయతీ కార్యదర్శులకు ఎన్నికల నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లెక్కల అరుంధతి మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్ ఎస్సై రణధీర్ రెడ్డి మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ఏఈ ఎంబి ఇంట్రా మంగ్య నాయక్ పంచాయతీ కార్యదర్శులు రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు మధ్యలో గుంతలు ఇంకెన్నాళ్లు ఈ తిప్పలు

- కన్ను మూసి తెరి స్తే ప్రాణాలకు తప్పదు ముప్పు



తెలంగాణ పత్రిక (బోయినిపల్లి, అక్టోబర్,08)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక రింగ్ రోడ్డు నుండి విలాసాగర్ వైపు వెళ్లే రోడ్డు కమాన్ కింద రోడ్డుకు పొడవుగా రోడ్డు మధ్యలో మోకాలు లోతు వరకు పెద్ద పెద్ద గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అలాగే వర్షాలు కురిసినప్పుడు ఆ గుంతలో నీరు నిలిచి రోడ్డుపై గుంత లోతు తెలియక వాహనదారులు కాలినడకన వచ్చే వాళ్ళు ఆందోళన చెందుతున్నారు. గుంత వల్ల ఈ రోడ్డు రాకపోకలకు అద్వాన్నంగా మారింది. రోడ్డు పాడై సంవత్సరాలు గడిచిన ఏ అధికారి గాని ఏ నాయకుడు గాని పట్టించుకోవడం లేదు ఇంకా పది, పదిహేను, రోజుల్లోపు రైతులు పంట పొలాలు కోసుకొని, వడ్ల సెంటర్ కు తీసుకుపోవాలంటే అదే దారి అలాగే ఈ రోడ్డు విలాసాగర్ నుండి గంగాధర, కరీంనగర్, హైవే కు కలిసి ఉంటుంది. ఈ దారి వెంబడి ప్రతి రోజు వందలాది వాహనాలు నడుస్తుంటాయి. ఈ రోడ్డు పై ప్రయాణం చేయాలంటే వాహనదారులు, బాటసారులు కూడా భయపడే పరిస్థితి నెలకొంది కాబట్టి అధికారులు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకొని రోడ్డు బాగుచేయాలని వాహనదారులు, గ్రామ ప్రజలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఉండవల్లి తన నివాసంలో ఖమ్మం టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ

అక్టోబర్ 8 ఖమ్మం టౌన్ (తెలంగాణ పత్రిక)

తెలంగాణ తెలుగుదేశంపార్టీ కీలక నాయకులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో పార్టీ పరిస్థితులు ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో టీడీపీ స్థితిగతులు నాయకుల సమన్వయం.కేడర్ చైతన్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు జిల్లాలో పార్టీని మరింత బలపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రతి గ్రామంలో టీడీపీ పతాకం ఎగరాలన్నదే లక్ష్యంగా పనిచేయాలని ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు విజయాలు మరింత బలంగా ప్రతిధ్వనించేలాగా కృషి చేయాలని ఖమ్మం బాధ్యులు జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు తో అన్నారు. అనంతరం పార్టీ పునరుజ్జీవనానికి కొత్త వ్యూహాలతో ముందుకు సాగాల్సిన సమయం వచ్చిందని చంద్రబాబు స్పష్టం చేశారు ఈ సమావేశంలో చంద్రబాబు ఖమ్మం జిల్లా నాయకుడు వనమా వాసును ప్రత్యేకంగా



అభినందించారు. ఖమ్మం జిల్లాలో టీడీపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తూ కేడర్లో కొత్త ఉత్సాహం నింపుతున్న వాసు కృషిని సీఎం ప్రశంసించారు, ఖమ్మం రాజకీయాల్లో టీడీపీకి తిరిగి ఊపునివ్వడానికి వాసు చూపుతున్న కృషి గమనించదగ్గదని తెలిపారు పార్టీ కోసం వాసు చేస్తున్న కృషి కొనసాగించాలని సూచించారు. వాసు చేపడుతున్న కార్యక్రమాలు స్థానిక స్థాయిలో జరుగుతున్న మార్పులను జిల్లా నేతలు చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో టీడీపీ బలోపేతానికి కేడర్ పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు, వాసును తనతో నిరంతరం టచ్లో ఉండాలని పార్టీ



కార్యక్రమాల పై నేరుగా సమాచారం పంచాలని సూచించారు ఈ భేటీ టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది ఖమ్మం జిల్లాలో టీడీపీకి ఇది కొత్త ఊపునిచ్చే పరిణామంగా నేతలు భావిస్తున్నారు చంద్రబాబు సూచనలతో ఖమ్మం జిల్లాలో పార్టీకి నూతన జోష్ వచ్చిందని టీడీపీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- బి.ఎస్.పి జిల్లా సీనియర్ నాయకులు డా రాపాక శ్రీశైలం

దేవరుప్పుల, అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక):

దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, సామాజికవేత్త డాక్టర్ రాపాక శ్రీశైలం అన్నారు. బుధవారం దేవరుప్పులలో ఆయన మాట్లాడుతూ ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజన్నారు. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత,లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పార్టీ భావిస్తోందన్నారు. దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ, ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదన్నారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యమే జస్టిస్ బి.ఆర్. గవాయి పై జరిగిన దాడి అని ఆయన అన్నారు. దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మగౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలన్నారు. రాజ్యాధికారం దక్కనంతకాలం మన జాతులకు అవమానాలు, అణిచివేతలు, దాడులు తప్పవు అన్నారు. ఈ దేశంలో రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తులు ఎంతటి ఉన్నత స్థాయి పదవులు అనుభవించిన సరే, వాళ్ళకు ఆత్మగౌరవం, రక్షణ రెండూ ఉండవన్నారు. ఇంతకాలం అవమానాలు, అణిచివేతలకు గురైన వర్గాల ప్రజలే ఇప్పుడు దేశాన్ని పాలించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడు మాత్రమే మన జాతులకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం దక్కుతుందన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికార సాధన కోసం మాన్యవర్ కాన్షీరామ్ బీఎస్పీని స్థాపించారన్నారు. జస్టిస్ బి.ఆర్.గవాయికి బీఎస్పీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన అన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా బీఎస్పీ నాయకులు,



కార్యకర్తలు అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో మీడియా సమావేశాలు నిర్వహించి ఈ దాడిని తీవ్రంగా ఖండించాలని కోరారు.

## స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్ పి సి యల్ పెట్రోల్ బంకును బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడమే కాకుండా దీని పై వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించే పోలీస్ పెట్రోల్ బంక్ కు మంచి గుర్తింపు వస్తుందని ఆకాంక్షించారు. వినియోగదారులు తప్పకుండా పోలీస్ పెట్రోల్ బంక్ ను



సందర్శించి పోలీస్ సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా HP pay యాప్ ద్వారా నగదు చెల్లింపులు జరిపితే డిస్కౌంట్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, నఫ్సాద్ .టి.ఎన్. (వరంగల్ T.O HPCL చీఫ్ రీజినల్



మేనేజర్) సమ్మయ్య. (సేల్స్ ఆఫీసర్) సంకేత్ (ఇంజనీరింగ్ ఆఫీసర్)బి. రాహుల్(ఇంజనీరింగ్ ఆఫీసర్) సిఐ సాగర్, అర్ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, నాగుల్ మీరా, కొణిజర్ల ఎస్సై సూరజ్ పాల్గొన్నారు.

## కోదురుపాక లో మై భారత్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

- గెలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 08)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలో మై భారత్, అలాగే కొదురుపాక స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో వాలీబాల్ 14 టీమ్స్ కబడ్డీ 8టీమ్స్ పాల్గొన్నాయి.కబడ్డీ మొదటి బహుమతి బోయినిపల్లి టీం, రెండో బహుమతి నర్సింగాపూర్ టీం ,వాలీబాల్ మొదటి బహుమతి కొదురుపాక టీం , రెండో బహుమతి విలాసాగర్ టీం విజయం



సాధించాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మై భారత్ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్, మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడారంగంలో రాణించాలని ఉన్నత విద్యతోపాటు మానసిక ఉల్లాసం నింపడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని రోజు రోజు యువత క్రీడల వైపు మొగ్గ చూపకుండా సమయాన్ని వృధా చేస్తున్నారని అంకిత భావంతో క్రీడల వైపు యువత ముందుకు రావాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుదురుపాక స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ర్యాకం రాజేష్, నాగుల వెంకటేష్, ఒజ్జెల అభి, మైలారం రాజు, నజీర్, కొండం శ్రీనివాస్ రెడ్డి, సారంపల్లి రాజు, రాజేంద్రప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు సంతానం ఉన్నవాళ్లకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని డిమాండ్

బోయినిపల్లి,అక్టోబర్ 08,తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో నాయకులు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎన్నికల్లో ముగ్గురు సంతానం కలిగిన వారికి కూడా అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈరోజు మండల కేంద్రంలో ప్రత్యేక ప్రకటన చేశారు. పక్క రాష్ట్రంలో ముగ్గురు సంతానం కలిగిన వాళ్ళు ఎన్నికల్లో పోటీ చేయకూడదు అనే నిబంధనను ఎత్తివేస్తూ వారికి ఎలాగైతే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించారో, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ నిబంధనను ఎత్తివేయాలని అలాగే రాష్ట్రంలో ఎంతోమంది ప్రజలకు సేవ చేయాలని. ఆశతో ఉన్న నాయకులు నిబంధనతో వారు పోటీ చేయలేకపోవడం జరుగుతుంది కావున ముఖ్యమంత్రి, అలాగే పంచాయతీరాజ్ మంత్రి, సమాలోచనచేసి నిబంధన ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ సస్ డైరెక్టర్ కనకయ్య, మాజీ సర్పంచ్ మాడిశెట్టి జనార్ధన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొప్పుల బుచ్చిరాములు పటేల్, జేఏసీ అధ్యక్షులు మాడిశెట్టి గంగయ్య, పటేల్ స్వామి,పటేల్ రమేష్, రాజులు, పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన చేరిఅప్ప రెడ్డిపల్లి బిఆర్ఎస్ నాయకులు

**– కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**
**– గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం – ఎమ్మెల్యే**

తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలో శేరిఅప్ప రెడ్డిపల్లి గ్రామపంచాయతీ లోని తూర్పు తండాకు సంబంధించిన కొర్ర లక్ష్మణ్ నాయక్, మరియు వారి కుటుంబ సభ్యులందరూ అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ బిఆర్ఎస్ పార్టీ వీడి కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువను కప్పుకున్నారు. చేరిఅప్పరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల అందరి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం పట్ల ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామాలను అభివృద్ధి చేయడంలో ముందుండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం



లోని అన్ని గ్రామాలకు రోడ్డు పనులు మొదలు అవుతున్నాయి. అలాగే ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో చాలా మార్పులు ముఖ్యంగా గ్రామంలో ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు సౌకర్యం, సన్న బియ్యం, రేషన్ కార్డ్స్, సిలిండర్, మహిళలకు వడ్డేరేని రుణాలు, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు ఇంకా చెప్పుకుంటూ పోతే ఉద్యోగాలు కల్వకుర్తి లోని ఎన్నో అభివృద్ధి పనులు కేవలం అధికారంలోకి వచ్చిన సంవత్సరం నరల్లోనే చేసి చూపెడుతున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి వల్లనే అని ఆయన అన్నారు. ఇంకా దాదాపు మూడు సంవత్సరాల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుంది రాబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించబోతుంది స్థానిక ఎన్నికల్లో కూడా అందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించి మీ గ్రామాలను మీ మండలాలను అభివృద్ధి చేసు కోవాల్సిన బాధ్యత మీకే మన ప్రజలందరికీ ఉంది అంటూ ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి, బిజెపి పార్టీకి సంబంధించిన వ్యక్తులను గెలిపిస్తే మీ గ్రామ అభివృద్ధి చేసుకోవడం విఫలమవుతారు.గ్రామాల అభివృద్ధి వెనక పడు తుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని గ్రామాలలో తూర్పు తండా బిఆర్ఎస్ కార్యకర్తలు తీసుకున్న నిర్ణయం అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలిచే విధంగా అన్ని గ్రామాల్లో తీసుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలంటూ కల్వకుర్తి ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జస్టిస్ బీఆర్ గవాయ్ పై జరిగిన షూ దాడి అమానుషం మీసాల ఉపేందర్

పాలకవీడు: అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై సనాతన ధర్మం ముసుగులో అడ్వకేట్ రాకేష్ కిషోర్ తన కాలి బూట్ తో జరిపిన మనువాద దాడిని భారత దేశం పై జరిగిన దాడిగా పరిగణిస్తూ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల ఉపేందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడిజరిగిన రోజు దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజు అని, భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత, లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే భారత జాతి భావిస్తుంది అని సుప్రీమ్ కోర్ట్ మన రాజ్యాంగానికి రక్షకుడు,మన ప్రజాస్వామ్యానికి ప్రాణం, న్యాయం కోరిన ప్రతి పౌరుడి చివరి ఆశ్రయమై, మన హక్కులు, స్వేచ్ఛలు, న్యాయము న్నాయన్న విశ్వాసం కల్పించే మహత్తరమైన సంస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై న్యాయాదేవత ముందే చేసిన దాడి కేవలం వ్యక్తిగత దాడి కాదు అని ఇది భారత రాజ్యాంగం మీద, ప్రజాస్వామ్యం మీద, న్యాయం మీద దాడి అని భారత దేశానికే ఘోర అవమానం అని,సీనియర్ న్యాయవాది అయిన రాకేష్ కిషోర్ ఉద్దేశ్యపూర్వకంగా దేశ అత్యున్నతన్యాయస్థానంలో కనీసవిలువలు ,నియమని బంధనలు అతిక్రమించి ఎవరి ప్రోద్బలంతో ఈ దాడి చేశారో విచారణ జరిపి రాకేష్‌ను దేశద్రోహిగా పరిగణించాలని కోరారు. న్యాయస్థానం స్వతంత్రంగా ఉంటేనే ప్రజాస్వామ్యం నిలుస్తుందని, న్యాయ మూర్తి గౌరవం కూలిపోతే, దేశ ప్రతిష్ఠ కూలిపోతు ందని, ఇది ప్రతి భారతీయుడికి జరిగిన అవమానం అని, దాడి తరువాత కూడా ఏమాత్రం జంకకుండా ఇలాంటి దాడులు తనను ఏమాత్రం ప్రభావితం చేయలేవని అంటూ ఎంతో హుందాగా తన విధులను నిర్వర్తించిన జస్టిస్ బి.ఆర్.గవాయికి భారత జాతి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది అని, తెలుగు నేలపై మహాత్మా పూలే, అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో



పోరాడుతున్న, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఎస్సీ, ఎస్టీ,బీసీ కులసంఘాల నాయకులు జస్టిస్ బి.ఆర్ గావాయి పై జరిగిన దాడిని గమనించి, సనాతన ధర్మం ముసుగులో జరుగుతున్న ఇటువంటి అమానవీయ దాడులను తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

## నిష్పాక్షికంగా ఎన్నికలను విజయవంతం చేయాలి

**– అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ కె హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (తెలంగాణ పత్రిక):

జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి భంగం కలగకుండా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్ లు ఎసిఎల్బి, ఎసి రెవెన్యూలతో కలిసి ఐడిఓసి సమావేశ మందిరం లో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది విధులు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలు జరిగేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని. జిల్లాలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తిం




చాలని ,సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, ఇబ్బందులను గుర్తించి వాటిని నిర్దేశించిన ఫార్మెట్ లలో నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా టిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిదని, వారు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ఎస్ఎచ్ఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ స్థాయి అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పకడ్బంది నివేదికలు సిద్ధం చేయాలని, మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్, సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్, పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా ముందుగానే సమీక్షించుకోవాలని, పోలింగ్ రోజు పోలింగ్ సామాగ్రి తరలింపు మరియు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎసిఎల్బి గరిమా అగ్రవాల్, ఎసి రెవెన్యూ అబ్దుల్ హమీద్, ఏసీపీలు, ఆర్డీఓలు, సీఈఓ , డిఆర్డిఓ, డీపీఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడలను ప్రారంభించిన

**– వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

వరంగల్ జిల్లా అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను అధికారికంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ:"విద్యతో పాటు క్రీడలలోనూ రాణించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమ వుతుందని, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహన శక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడలలో పాల్గొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని వరంగల్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా క్రీడలలో రాణిం చాలని తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని, ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు.జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ



క్రీడల్లో పాల్గొంటున్నారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖోఖో తదితర క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా యువజన క్రీడల అధికారిని సత్యవాణి, జిసిడిఓ ఫ్లారెన్స్, డిసిఇబి కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా పాఠశాల



క్రీడల కార్య దర్శి సోనబోయిన సారంగపాణి, జిల్లా వ్యాయామ విద్య ఉపాద్యాయ సంఘం అధ్యక్షులు పాక శ్రీనివాస్, అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జలగం రఘువీర్, కోశాధికారి వెంకటేశం, రిటైర్డ్ పిఈటి చెన్నబోయిన రామదాసు, పీజీహెచ్ఎం రాజు బోయిన బిక్షపతి, హనుమకొండ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి కుమార్, అండర్ 19 ఎస్ జిఎఫ్ సెక్రెటరీ నరేడ్ల శ్రీధర్, వరంగల్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ గ్రామపంచాయతీ సర్పంచులు పోటీ అభ్యర్థుల నుంచి అప్లికేషన్ కార్యక్రమం

**– పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం బి బ్లాక్ అద్యక్షులు రాయల శాంతయ్య**



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండల కేంద్రంలోని, ధన్బాద్, రుద్రంపూర్, పెనగడప, రాంపురం, అంబేద్కర్ నగర్, తదితర, గ్రామ, పంచాయతీల్లో ఎంపిటిసి, జడ్పిటిసి,పంచాయతీ ప్రెసిడెంట్,తదితరులు పోటీ చేసే అభ్యర్థులు దగ్గర అప్లికేషన్స్ తీసుకోవడం జరిగింది, ఈ యొక్క కార్య క్రమంలో మాజీ జడ్పిటిసి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఒకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, కోనేరుచిన్ని,పిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, కొత్తగూడెం బి బ్లాక్ అద్యక్షులు, రాయల శాంతయ్య, నాగ రాజు, కర్ణ,పల్లపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానించిన

**– కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అద్యక్షులు, రాయల శాంతయ్య**



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం లోని, చుంచుపల్లి మండల కేంద్రంలోని, విద్యానగర్ కాలనీ యందు కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అద్యక్షులు రాయల శాంతయ్య ఆహ్వానం మేరకు తేనేటి విందుకు హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలు ఎన్నికల మీద చర్చించడం జరిగిందని. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని చర్చించారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ, కొత్తగూడెం టౌన్ ఓ బి సి, అధ్యక్షులు, పల్లపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టి ఎల్ ఎం మేళాకు ఎంపికైన నెహ్రూనగర్ ఉపాధ్యాయుడు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08, తెలంగాణ పత్రిక

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతా నగర్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి టిఎల్ఎం మేళాలో తెలుగు విభాగంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నెహ్రూనగర్ ఉపాధ్యాయుడు వాసాల హరిప్రసాద్ ఎస్ జిటి తయారుచేసిన టి ఎల్ ఎం ఉత్తమ ప్రదర్శనతో త్వరలో నిర్వహించే రాష్ట్రస్థాయి టి ఎల్ ఎం మేళాకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి దూస రఘుపతి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం లకావత్ మోతిలాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.గణేష్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## లింగన్నపేటలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటలో కలియుగ వైకుంఠ దేవుడు ఆయన శ్రీనివాసుని రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఇట్టి రథోత్సవాన్ని చూడటానికి లక్షలాది భక్తులు పురవీధుల్లో వేచి చూశారు పురవీధుల గుండా రథోత్సవం జరుగుతున్నప్పుడు భక్తుల నోట గోవింద నామస్మరణలతో లింగన్నపేట పురవీధులు మారుమోగాయి ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య తోపాటు మండల వివిధ పార్టీల నాయకులు ప్రముఖులు ప్రజలు ఇట్టి రథోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## దుబ్బాక జడ్పీటిసి బరిలో డిబిఎఫ్ నేత భీమ్ శేఖర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (తెలంగాణ పత్రిక):



దుబ్బాక జడ్పీటిసి ఎస్సీ జనరల్ రిజర్వు స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా జడ్పీటిసి బరిలో ఉంటున్నట్లు డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు భీమ్ శేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భీమ్ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, తన గళంతో పాటలు పాడుతూ ప్రజలను ప్రభావితం చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీలో జరిగే సామాజిక తనిఖీలో డిఆర్పి గా పని చేసి అవినీతిని అరికట్టేందుకు తాము కృషి చేయటం జరిగిందని అన్నారు. పిడిఎస్యు విద్యార్థి సంఘంలో ఉన్నప్పుడు ఆర్టీసీ కార్మికుల సమ్మెలో కీలకపాత్ర పోషించడం జరిగిందని, డిబిఎఫ్ లో కార్యకర్తగా ఉంటూ జిల్లా అధ్యక్షునిగా జిల్లాలోని విద్యార్థులు, హాస్టల్స్, ఉపాది హామీ కూలీలు, అనేక ప్రజా సమస్యలపై పనిచేయడం జరుగుతుందన్నారు. కరోనా కష్టకాలంలో దుబ్బాక, సిద్దిపేట, నియోజకవర్గాలలో కరోనా పై అవగాహన కల్పించి, మాస్కులు, శానిటైజర్లు, ఆక్సిమీటర్లు, థర్మామీటర్లు పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉండే ఓ యువ నాయకుడిగా, స్వతంత్ర అభ్యర్థిగా జడ్పీటిసి అభ్యర్థిగా బరిలో ఉండేందుకు మీ ముందుకు వస్తున్నానని, తొమ్మిది సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ అనేక ప్రజా సమస్యలపై పనిచేస్తున్నాని... మంచి మనసుతో తమను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

## ధోతి కట్టుంచు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన- రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం,నర్సంపేట పట్టణం,ద్వారకపేటకు చెందిన మద్దెల కిరణ్ – మౌనిక దంపతుల కుమారులకు ధోతి కట్టించు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు సీనియర్ నాయకులు మధ్యల శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటిసిగా నన్ను ఆశీర్వదించండి డాక్టర్ గౌటే గణేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 8



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గౌటే గణేష్ గంభీరావుపేట శివసేన పార్టీ నుండి జెడ్పీటిసిగా తనను ఆశీర్వదించాలని కోరారు గంభీరావుపేట జెడ్పీటిసి స్థానం బీసీ జనరల్ కు కేటాయించారు గౌటే గణేష్ శివసేన పార్టీ నుండి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతున్నాడు తాను రెండుసార్లు సిరిసిల్ల ఎమ్మెల్యేగా శివసేన నుండి పోటీ చేశాడు గణేష్ మాట్లాడుతూ మండలంలోని పేద ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నానని గంభీరావుపేట లింగన్నపేట గ్రామాల మధ్యలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ధర్నా రాస్తారోకోలు చేశానని కొత్తపల్లి డబల్ రోడ్డు కోసం పాదయాత్రలు, బిక్షాటనలు నిరాహార దీక్షలు ధర్నాలు చేశానని గుర్తు చేశారు ప్రజా సమస్యలే తన సమస్యలుగా పోరాటాలు చేస్తున్న తనని మండలం అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఒక్క అవకాశం ఇస్తే మండల రూపురేఖలు మారుస్తానని తెలుపుతూ ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని మండల ప్రజల్ని కోరుతున్నారు.

## పాల్వంచలో బుధవారం జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలో బుధవారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని ఆశీర్వదించారు. కేటీపీఎస్ ఉద్యోగి పాత పాల్వంచ నివాసి,మైనేని భాస్కర్ రావు కుమార్తె,నిశ్చయతాంబూలాల, కార్యక్రమంలో,కొత్వాల,పాల్గొని ఆశీర్వదించారు. పాల్వంచనివాసి దోసకాయల వెంకట సత్యనారాయణ కుమారుడు వెంకట నికిత్, వివాహ రిసెప్షన్లో,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి

– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలంలో కొత్వాల పర్యటన, త్వరలో స్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు తమ సత్తా చాటి పార్టీ అభ్యర్థుల విజయానికి కంకణ బద్దులు కావాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని, దంతేల బోర, ఎస్సీ కాలనీ, బంద్రు గొంద, గ్రామాలలో, కొత్వాల, తోపాటు కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాలలో, కొత్వాల, మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే స్థానికంగా కూడా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. కార్యకర్తలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, జడ్పీటిసి,ఎంపీటీసీ, సర్పంచ్, ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని, కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, పెద్దమ్మతల్లి దేవాలయం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ధర్మసోత్ ఉపేందర్ నాయక్, జమ్ముల రాజశేఖర్,మాజీ ఎంపీపీ కాక శ్రీనివాసరావు,దంతెల బోర మాజీ సర్పంచ్ బెల్లం అలివేలు, నాయకులు బోధ శ్రీలత రెడ్డి, గోసుల సతీష్, కొర్రయ్య, తెల్లం మల్లేష్, పోలేబోయిన వెంకటేశ్వర్లు, కంటే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి గవాయి పై దాడి హేయమైన చర్య

-దాడి చేసిన లాయర్ పై దేశద్రోహి కేసు నమోదు చేయాలి

-న్యాయమూర్తి గవాయి పై దాడి పట్ల జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తున్నాం

-తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కొప్పుల రమేష్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, పోస్ట్ ఆఫీస్ ఏరియాలో గల అంబేద్కర్ విగ్రహం నందు, దళిత సంఘాల ఆధ్వర్యంలో, నిరసన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కొప్పుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ, సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం, న్యాయవ్యవస్థ గౌరవం కోసం ప్రజలు సామాజిక ఉద్యమ కారులు, ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చినారు, భారత సుప్రీంకోర్టు దళిత ప్రధాన న్యాయమూర్తి, గవాయిపై జరిగిన అమానుష దానిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాదు మొత్తం న్యాయ వ్యవస్థ పై మరియు రాజ్యాంగ విలువలపై జరిగిన ఘోరమైన దాడి అని మేము ఖచ్చితంగా అభివర్ణిస్తున్నాము, ఇలాంటి దాడులు పునరా వ్రతం కాకుండా, దాడి చేసిన లాయర్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని, లాయర్ వృత్తి నుంచే తొలగించాలని, నాయ వ్యవస్థకు రక్షణ లేకుండా పోయిందని, ఇలాంటి దాడులు , భారతదేశంలో గాని, ఆయా రాష్ట్రాల్లో గాని, చట్టాన్ని సవరణ చేయాలని, ఈ సందర్భంగా, జర్నలిస్టులు ముక్త కంఠంతో ఖండిస్తున్నాము, ఈ యొక్క కార్యక్రమంలో బొమ్మెర శ్రీనివాస్ మాదిగ, మందిని లక్ష్మి, వానపాకుల రాంబాబు, ఎర్ర కామేష్, పూసపాటి శ్రీను, అంతోటి నాగేశ్వరరావు, అంతోటి పౌలు, పూల రవీందర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు నోటును సమాధి చేద్దాం

-స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఆశయం నాదైతే ఆదరణ మీది.

-ఓటుకు నోటును సమాధి చేద్దాం నిజాయితీగల న్యాయకత్వానికి పునాదులేద్దాం.

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 ( తెలంగాణ పత్రిక ) :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జప్తి నాచారం గ్రామ పంచాయితీలో సుమారు 12వందల ఓటర్లు ఉంటారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ముస్త్యాల యాదగిరిని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామస్థులకు ముందస్తుగా తెలిపిన 9మ్మిది గార్యాంటిలను తూచతప్పకుండ అమలు చేసి దేశంలోనే జప్తి నాచారాంకు మంచి గుర్తింపును తీసుకువచ్చే పనులను చేపట్టి మన గ్రామ ప్రజల సంకల్పన్ని ఒక చెరగని విజయోత్సవ గుర్తింపును తెస్తానని తెలిపారు. నేను నా గ్రామస్తులకు కలిపిస్తున్న అవగాహనాలో ప్రధానమైంది ,పవిత్రమైంది ఓటు. రాజ్యాంగం కలిపించిన నిజాయితీగల ఓటును స్వార్ధంతో నాయకులు ఓటుకు నోటు తెరలేపి ఓటర్ ను మభ్యపెటి వారి మనోభావాలను సమాధి చేసె నాయకుడిని కాదు. నిజాయితీ గల నాయకత్వానికి పునాదులేసి గ్రామంలో మార్పును తెచ్చుటకే నా లక్ష్యం అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించి హౌరానేలా చాటిచెపుతానని అన్నారు. గ్రామ ప్రస్తుత స్థితి గతులను ఉద్దేశించి వెలువర్చిన గ్యారంటీలు, ఫ్లెక్సీ పోస్టర్లో, మొదటి గ్యారంటీ ప్రభుత్వ పాఠశాలలొ ఉపాధ్యాయులకు అండగా నిలిచి విద్యార్థులకు నాన్యమైన, హింది, ఇంగ్లీష్, గణిత భోదనలో ప్రైవేట్ పాఠశాలలను తలదాన్నే తిరులో తీసుకెళ్ళుటకు కృషి చేస్తున్నట్లు ఉంది. రెండవది గ్రామ ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండే విదంగా తోడ్పాడుటకు ముందుంటునట్లుగా ఉంది.




మూడవది ప్రమాదవ శత్తు ప్రజలు ఆస్పత్రిల్లో చేరి తుది శ్వాసను విడిచి, దారి ఖర్చులు లేక సతమతమౌతు, గ్రామానికి చేరుకోలేనటువంటి పరిస్థితులు జప్తి నాచారం గ్రామంలో ఎవరికి ఎదురవ్వకుండా ఉండేందుకు రెండు వందల కిలోమీటర్ల వరకు ఇందనపు ఖర్చులతో ఉచిత సంజీవని వాహనాని సమకూర్చుతున్నట్లు ఫ్లెక్సీ లో స్పష్టపరిచారు. నాలుగవది గ్రామంలో నిరుద్యోగ యువతీ, యువకులకు సాంకేతిక పరమైన కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేలా అవగాహనా కలిపించి పరిశ్రమల నిర్వహణకు సిద్ధపడి ఇతరులకు ప్రైవేట్ ఉద్యోగ ఉపాది కల్పన చూపే మార్గదర్శకులుగా తోడుంటాననే తిరులో వెలుపరిచారు. ఐదవ గ్యారంటీ రాష్ట్రంలో మహిళలు ఎంతో మక్కువతో తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులతో ఘనంఘా కొలిచి గంగమ్మ ఒడికి చేర్చే బతుకమ్మ సంబరాలకు అనువైన స్థలంలో అరుదైన పర్యాటక పుష్కర ఘాట్ ను నిర్మించుటకు కృషి చేస్తున్నట్లుతెలిపారు. ఆరవ గ్యారంటీ, ఉన్నత వర్గాల్లో కొంతమంది రెడ్డి, బ్రాహ్మణ కులాల వారు ఆర్థికంగా అట్టడుగున్నపడి ప్రభత్వ సబ్సిడి ఋణాల కోసం ఎదిరిచూస్తున్నవారికి దిక్కుచూసిగా ఉంటాని భరోసానిస్తున్నట్లు, ఏడవ గ్యారంటీ ఎస్సి ఎస్టి బిసి మైనార్టీ కులాలకు ప్రభుత్వ కార్పొరేషండ్లు ఉన్నాయని తెలుసు కాని వాటి సబ్సిడీ ఋణ సహాయం పొందు మార్గం చూపే సారధిగా



ఉంటున్నట్లు గ్యారంటీల్లో వెలుపరిచాడు. ఎనిమిదివ గ్యారంటీ, గ్రామంలో రైతు భూ సమస్యలు అధికంగా ఉన్నాయి వాటి పరిష్కారం కోసం బాధితులు కార్యాలయాలచుట్టు తిరుగవలసివస్తుంది, కనుక రైతు భూ సమస్యల తిప్పలు సకాలంలో పరిష్కారం కోసం పంచాయితీ కార్యాలయంలోనే సంబంధిత అధికారులను నియమించుటకు కృషి చేయనున్నట్లు తెలిపారు. తొమ్మిదవ గ్యారంటీ, ప్రజల రక్షణ కోసం బాడర్లో జవాన్ శత్రువులనుండి దేశాన్ని కాపడుటకు కంటిమీద కునుకు లేకుండా ఎలా శ్రమిస్తున్నాడో అదేవిదంగా దేశానికి అన్నం పెట్టె కిసాన్ కూడా అలాగే శ్రమించి అలసిపోతున్న రైతులకు, వారి కుటుంబ సమ్మెతంగా ఉల్లాసమైనా ఆనందాన్ని పొందుటకు ప్రతి యేటా వేసవి రోజుల్లో వినోదాత్మకమైన ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి అలసటను మరిచి ప్రశాంతంగా ఉండేవిదంగా చూస్తానని, ఫ్లెక్సీ పోస్టర్లలో పొందుపరిచారు. వచ్చే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఎవరిని సర్పంచ్ అభ్యర్థిగా నియమించుకుంటే గ్రామం అభివృద్ధి పథంలోకి వస్తుందని ప్రజలను ఆలోచింపజేసె గ్యారంటీలు వెలువరచి, ఇతర అభ్యర్థులకు ముచ్చేముటలు పట్టిస్తున్నాడు ముస్త్యాల యాదగిరి. ప్రజల్లో సర్పంచ్ అభ్యర్థిని ఎన్నుకునే విధానం, ప్రశ్నించే తత్త్వం రావాలనే ఓటుకు నోటును సమాధి చేసేవిదంగా ప్రజల్లో మార్పు, యువతీ యువకుల్లో చైతన్యం రావాలి అప్పుడే స్థానిక సంస్థల్లో గెలుపొందిన అభ్యర్థులను ప్రశ్నించే తత్త్వం వస్తుందని, ఫ్లెక్సీలో ప్రకటించిన విధానం ప్రజల్లో సంతోషం వ్యక్తమౌతుందని గ్రామస్థులు అంటున్నారు.

## కామ్రేడ్ చింతకింది నర్సయ్య వర్ధంతి వేడుకలు

మేడిపల్లి తెలంగాణ పత్రిక అక్టోబర్ 8



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపురం గ్రామంలో కామ్రేడ్ చింతకింది నర్సయ్య 36వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన 1989 సంవత్సరంలో సర్పంచ్ గా 16 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అక్టోబర్ 8 ,1989 సంవత్సరంలో పదవిలో ఉండగానే నక్సలైట్ల చేతిలో హత్య చేయబడ్డారు. పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని నాయకులు ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో కొండాపూర్, కల్వకోట , భీమారం ,లింగంపేట ,మేడిపల్లి ,కాచారం సిపిఐ గ్రామ కార్యదర్శులు.. చెరుకూరి రాజేశం, గూగ్గు ల్ గంగాధర్, పల్లిరాములు, కొండ రాజయ్య, చిలివేరి గంగా చారి, గంగ నరసయ్య జిల్లా మాజీ సిపిఐ కార్యదర్శి భూమయ్య, ప్రజానాట్యమండలి అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, ఎదులాపురం గంగరాజం ,శ్రీనివాస్ ,చిన్నయ్య, నారాయణ మండల కార్యదర్శి మునుగూరి హనుమంతు మరియు కుటుంబ సభ్యులు చింతకింది చంద్రశేఖర్, వడ్డకట్ట గణేష్, ఇట్టే మురళి, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బి కే ఆర్ నూతన పెట్రోల్ బంక్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న

-అనతి కాలంలోనే వ్యాపార పురోభివృద్ధి చెందాలి
-ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,
-పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు,జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ.వెంకటరెడ్డి

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నుండి ఖమ్మం ప్రధాన రహదారి వెంబడి కొమ్ముగూడెం ప్రాంతంలో జూలూరుపాడు మాజీ ఎంపీపీ లాలూ నాయక్ కఏర్పాటుచేసిన బి కే ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగాసీతారాములు పాల్గొన్నారు .ఈ సందర్భంగా నాగాసీతారాములు మాట్లాడుతూ వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ ,డీజిల్ అందజేసి వాహనదారుల మన్ననలు పొందుతూ అనతి కాలంలోనే వ్యాపార పురోభివృద్ధి



సాధించాలని అయన ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు ,అర్జునరావు, రాజశేఖర్, మంగీలాల్ , నర్సింహారావు, మధు, సతీష్, కిషన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# భారతీయ జనతా పార్టీలో మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తాం

-బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

నర్సంపేట మండల మహిళా నాయకురాలు జినుకల కవిత తో పాటు రామారం గ్రామానికి చెందిన 15కుటుంబాలు మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు 33% శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత మన ప్రియతమ నాయకులు నరేంద్ర మోదీ ,నర్సంపేట



నియోజకవర్గంలో మహిళలకు సముచిత స్థానం కల్పించి,రాజకీయంగా రాబోయే ఎన్నికల్లో అవకాశం కల్పిస్తాం నర్సంపేట నియోజకవర్గంలో రాజకీయంగా ఆసక్తి ఉన్న అక్క చెల్లెళ్ళకు బీజేపీ పార్టీలోకి స్వాగతంగా ఆహ్వానిస్తున్న.స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషిచెయ్యాలని



అన్నారు.స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గెలుపు కోసం ఐకమత్యంతో పని చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి రాము,భట్టు మదన్,ఉపాధ్యక్షులు బోయిని సుధాకర్,బుసాని సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార ఘటనలో నిందితునికి 10 సం"ల కఠిన కారాగార జైలు శిక్ష మరియు రూ 1000 జరిమానా

-శిక్ష విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్
-కోర్టు నందు పదిమంది సాక్షుల వాంగ్మూలం.
-నేరస్తునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.
-నిందితుని వివరాలు.గుర్నులే నగేష్ s/o నీలకాంత్ , ఆదిలాబాద్ జిల్లా.

అక్టోబర్ 8 తెలంగాణ పత్రిక

వివరాలలో 2023 సంవత్సరం నవంబర్ 8వ తారీఖున బాధితురాలు నిందితుడి వ్యవసాయ భూమిలో పత్తి పంట చేనులో పత్తి ఏరడానికి వెళ్లిన సమయంలో ఎవరూ లేకుండా ఉన్న సమయాన్ని గ్రహించి నిందితుడు గుర్నులే నగేష్ బాధిత



మహిళను తన పత్తి చేనులో బలవంతముగా అత్యాచారం చేసినాడు. ఈ ఘటనపై సదరు బాధిత మహిళ మరుసటి రోజు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై డి రాధిక ఫిర్యాదును తీసుకొని క్రైమ్ నెంబర్ 153/23 తో, u/sec 376,506 IPC తో కేసు నమోదు చేయగా, అప్పటి సీఐలు కే నరేష్ కుమార్ మరియు డీన్ సాయినాథులు విచారణ పూర్తి చేసి కోర్టు నందు చార్జి సీటు దాఖలు చేయగా, కోర్టు డ్యూటీ అధికారి ఎంఏ జమీర్ పదిమంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, పీపీ ఏ ఏ రహీం సాక్షులను విచారించి కోర్టులో నేరం రుజువు చేయగా, ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ కే ప్రభాకర్ రావు నేరస్తునిపై పది సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటుగా వేయి రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ కేసు లో నేరస్తునికి శిక్ష పడటంలో కృషి చేసినటువంటి పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైసెన్ అధికారి ఎం గంగాసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల విధులను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణ వంటి అంశాలపై ఆయన అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి తన బాధ్యతను కట్టుదిట్టంగా, సమన్వయంతో నిర్వర్తించాలని సూచించారు. ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎంసీసీ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, వాటి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్ కేంద్రాలను గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. మండల కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు వంటి ప్రక్రియలపై సంబంధిత సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి అభ్యర్థులు తమ నామినేషన్ ఫారాలను ముందుగానే తనిఖీ చేసుకునే సౌకర్యం కల్పించాలని సూచించారు. రిటర్నింగ్ ఆఫీసర్లు స్వీకరించిన నామినేషన్లను అదే రోజు,టీ -పోల్, సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, ప్రతి రోజు సాయంత్రం నాటికి రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. తహసీల్దార్లు (మండల ఎంసీసీ నోడల్ అధికారులు) ఎస్ ఎస్ టి,, ఎఫ్ ఎస్ టి, బృందాల నివేదికలను సేకరించి జిల్లా నోడల్ అధికారులకు పంపాలని సూచించారు. జడ్పీటీసీ,నామినేషన్ల ప్రక్రియ సంబంధిత ఆర్డీవో / సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలిపారు.తుది అభ్యర్థుల జాబితా ప్రకటించిన తర్వాత బ్యాలెట్ పేపర్ తయారీ మరియు ముద్రణను తెలుగు వర్ణమాల క్రమంలో ఖచ్చితత్వంతో నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని కేంద్రాల వారీగా వేరు చేసి భద్రంగా ఉంచాలని ఎంపీడీఓలను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ర్యాలీలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్ల వినియోగానికి సంబంధించి ఎస్ హెచ్ ఓ, / సి ఐ ల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని కలెక్టర్ సూచించారు.నామినేషన్ల స్వీకరణ



అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి అక్టోబర్ 11వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు జరగనుంది. అక్టోబర్ 12న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 13న అప్పీల్ స్వీకరణ, అక్టోబర్ 14న అప్పీల్ విచారణ జరగనున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు అక్టోబర్ 15వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఉండగా, అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని వివరించారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, చట్టబద్ధంగా, సమన్వయంతో నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నోడల్ అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు సీఎజేపై దాడి యత్నం - మాల మహానాడు ఖండన

-దుండగుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

తెలంగాణ పత్రిక హైదరాబాద్, అక్టోబర్ 8 (ప్రతినిధి):

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై కోర్టు లోపలే బూటుతో దాడికి యత్నించిన రాకేష్ కిశోర్ అనే వ్యక్తి చర్యను మాల మహానాడు తీవ్రంగా ఖండించింది. ఇది కేవలం న్యాయవ్యవస్థ పైనే కాదు, రాజ్యాంగంపైన కూడా దాడి అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు తీవ్రంగా స్పందించారు. బుధవారం ట్యాంక్ బండ్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో మాల మహానాడు కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాకేష్ కిశోర్ చిత్రపటాన్ని చెప్పులతో కొడుతూ, చింపివేసి రాస్తారోకో చేశారు. దళితులు ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా,



వారిపై చులకన భావన ఇంకా కొనసాగుతూనే ఉందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర న్యాయశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితుడిపై కఠిన శిక్షలు విధించాలని వారు కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బైండ్ల శ్రీనివాస్, మాల మహానాడు ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు పరిమి కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భంగి ఆనంద్ బాబు, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి సరళ, మహిళా ప్రధాన కార్యదర్శి కె.లలిత, రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బి.మహేష్, యువ నాయకులు సుధాకర్, సోషల్ మీడియా కన్వీనర్ జి.రమేష్, నేతలు మహేష్, కోక్కు అనిల్, మన్నె రాకేష్, రమేష్, రమాదేవి, రామలీల, పద్మ, తలారి రాజు, క్రాంతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ కాలనీ పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన బేరి రామచందర్ యాదవ్



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 8,

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు శానిటేషన్ సిబ్బంది కొరత వల్ల కాలనీలో పలు ప్రదేశాల్లో చెత్త చెదారం పేర్కొంది. వీధిలైట్లు డ్రైనేజీ ఔట్లెట్ లేక మురుగునీరు కాలనీలో నిలబడి దుర్వాసన వస్తుంది. దీని వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలోని సమస్యలపై గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. కాలనీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్, సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు, జోషి రాఘవేంద్ర శర్మ, చిట్టెమ్మలాల్ రెడ్డి, జయ రెడ్డి, రాధా రాణి రెడ్డి, అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందించారు, కాలనీలో ఉన్న సమస్యలు త్వరగా పరిష్కరణ పరిష్కరించాలని విన్నవించుకున్నారు. కాలనీలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చర్యలుతీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ అసోసియేషన్ సభ్యులు.

# గర్షకుర్తి గ్రామంలో దారుణం

-వృద్ధ దంపతులపై మత్తు మందు చల్లిన దుండగులు
-స్పృహ కోల్పోవడతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలింపు
-చికిత్స పొందుతూ బుధవారం శంకరయ్య మృతి







గంగాధర అక్టోబర్ 08 (తెలంగాణ పత్రిక):

గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో వృద్ధ దంపతులపై మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు మత్తు మందు చల్లి దొంగతనానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళ్తే గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో నివసిస్తున్న గజ్జల శంకరయ్య, లక్ష్మి అనే వృద్ధ దంపతుల పై మంగళవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు మత్తు మందు చల్లి దొంగతనానికి పాల్పడినట్లు ఇరుగు పొరుగు వాళ్ళు తెలిపారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా స్పృహ లోకి రాకపోవడం తో అంబులెన్స్ లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గర్షకుర్తి గ్రామంలో ఒంటరిగా వృద్ధ దంపతులు నివసిస్తూ ఉండటం గమనించిన దుండగులు మత్తు మందు చల్లారు. ఇద్దరు స్పృహ తప్పి పడిపోగా ఇదే అదునుగా భావించి ఇంట్లోకి దూరిన దుండగులు గజ్జల లక్ష్మి మెడలో ఉన్న రెండన్నర తులాల బంగారు పుస్తెల తాడు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు ఇరుగు పొరుగు వాళ్ళు అనుమానిస్తున్నారు. శంకరయ్య ఇల్లు మిగతా ఇళ్లకు దూరంగా ఉండడం, పిల్లలు లేక దంపతులు ఇద్దరే ఒంటరిగా ఉంటున్నట్టు గ్రహించిన గుర్తు తెలియని వ్యక్తులు ఈ దారుణానికి పాల్పడినట్టు తెలుస్తుంది.విషయం తెలుసుకున్న ఎస్సై వంశీ కృష్ణ, బుధవారం వృద్ధ దంపతుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి ఈ విషయం పై ఇరుగు పొరుగు, వారిని బంధువులను వివరాలు అడిగి తెలుసుకొని వారు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బుధవారం మద్యాన్నం సమయం లో ఎస్సై వంశీకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వృద్ధ దంపతులను వివరాలు అడిగి తెలుసుకోగా శంకరయ్య మరణించినట్లుగా తన బార్య ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు తెలిపారు.